# కమలవాణి

30 జూలై 2023

పేజీలు 36

వెల 10

సంపుటి 23, సంచిక 14




ప్రధాని నరేంద్ర మోదీ యుఏఈ పర్యటన



భాజపా రాష్ట్రస్థాయి పదాధికారుల సమావేశం

# రాష్ట్ర అప్పులపై దృష్టి సారించాలి



## కేంద్ర అర్ధికమంత్రికి భాజపా అధ్యక్షురాలు పురందేశ్వరి వినతిపత్రం

ఆంధ్రప్రదేశ్లోని వైకాపా ప్రభుత్వం అప్పులు చేయడం తప్ప ఆస్తుల ను సృష్టించడం లేదని, రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమై ప్రజలు ఇబ్బం దులు పడుతున్నారని భాజపా అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురం దేశ్వరిగారు ఆరోపించారు. రాష్ట్రప్రభుత్వం ఎడాపెడా చేస్తున్న అప్పు లపై దృష్టి సారించాలని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీమతి నిర్మలా సీతారా మన్‌కు విజ్ఞప్తిచేశారు. పురందేశ్వరి భాజపా ఏపీ పార్టీ వ్యవ హారాల ఇన్చార్జి, కేంద్రమంత్రి శ్రీవి. మురళీధరన్, ఆర్థికమంత్రి శ్రీమతి నిర్మ లా సీతారామన్‌లను కలిసి ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆమె విలేకర్లతో మాట్లాడారు. “తెలుగు దేశం అధికారం లోకి వచ్చేనాటికి రాష్ట్రంపై రూ. 97వేల కోట్ల అప్పుల భారం ఉంది. ఆ పభుత్వం దిగిపోయేనాటికి ఆ అప్పు రూ.3,62,375 కోట్లకు చేరింది. అంటే అయిదేళ్లలో తెదేపా ప్రభుత్వ నికర అప్పు రూ.2.64 లక్షల కోట్లు, 2019 నుంచి 2023 జులై 18 నాటికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పు రూ.10,77,006 కోట్లకు చేరింది. అంటే వైకాపా ప్రభుత్వ నికర అప్పు రూ. 7.14 లక్షల కోట్లు. ఇందులో ఆర్బీఐకి తెలియజేసి ఎఫ్ఎల్బీఎం పరిమితుల్లో తీసుకున్నది రూ.. 2,39,716 కోట్లే. కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, ప్రభుత్వ ఆస్తులను తనఖా పెట్టి భారీగా అప్పులు తెచ్చింది. ప్రభుత్వ ఉద్యోగుల పీఎఫ్ డబ్బులనూ అనధికారికంగా మళ్లించడంపై వైకాపా ప్రభుత్వం జవా బు చెప్పాలి. ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్ ద్వారా అదనంగా అప్పులు తెస్తున్నట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయి. అప్పులకు దీటుగా అభివృద్ధి లేదు. ప్రభుత్వం అనధికారికంగా చేసిన అప్పులు ఎస్ఆర్బీఎం పరిధిలోకి రావడంలేదు. రాష్ట్రప్ర భుత్వం చౌకబారు మద్యాన్ని అధికధరలకు అమ్మి సొమ్ముచేసుకుంటూ.. ప్రజలకు  ఉచితాలు ఇస్తున్నా మని చెప్పుకుంటోంది. మహిళలు ఇబ్బందిపడినా, కుటుంబాలు కూలిపోయినా పర్వాలేదు, జేబులు నింపుకోవడానికి చీపిక్కర్ అమ్మి దానిపై వచ్చే ఆదాయాన్ని ఉచితాల కింద ఇస్తాం అన్నట్లు వ్యవ హరిస్తోంది. అందుకే అనధికారిక అప్పులపై దృష్టి సారించాలని నిర్మలా సీతారామన్ కు చెప్పాను. తప్పకుండా పరిశీలిస్తానని హామీ ఇచ్చారు” అని పురందేశ్వరి పేర్కొన్నారు. ●

# 2024 ఎన్నికల్లో

# ప్రధాన ప్రతిపక్షంగా నిలవాలి



## విజయవాడ రాష్ట్ర పదాధికారుల సమావేశంలో పురందేశ్వరి పిలుపు

భాజపాను ప్రజలకు చేరువచేస్తూ, బలోపేతం కావడానికి కార్యకర్తలంతా కృషిచేయాలని బీజేపీ అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి పిలుపునిచ్చారు. బీజేపీ అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి అధ్యక్షతన రాష్ట్రస్థాయి పదాధికారుల సమావేశం విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. సమావేశంలో జాతీయ సహ సంఘటన ప్రధాన కార్యదర్శి శివ ప్రకాష్ జీ, కేంద్ర మంత్రి, ఎపి బిజెపి ఇన్ చార్జి మురళీధరన్ జీ, జాతీయ కార్యదర్శి ఎపి సహ ఇంచార్జ్ సునీల్ దేవధవర్ జీ , మాజీ ముఖ్యమంత్రి శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు శ్రీసోము వీర్రాజు, భాజపా రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి శ్రీ మధుకర్‌జీ, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, బిజెపి ముఖ్య నేతలు, రాష్ట్ర, జిల్లాల ఇన్‌చార్జిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీమతి పురందేశ్వరి రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు వివరించారు. వైకాపా ప్రజా వ్యతిరేక పాలనను విమర్శించారు. ఇప్పటి వరకూ ప్రతిపక్ష పార్టీగా రాష్ట్రంలో చేసిన పోరాటాలు, ఉద్యమాలను గుర్తుచేసుకుంటూ కార్యకర్తలను ప్రశంసించారు. 2024 ఎన్నికల్లో భాజపా ప్రతిపక్ష పార్టీగా నిలబడేందుకు పనిచేయాలని కోరారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలను లబ్దిదారులకు చేరువ చేస్తూ, వారి ఆదరాభిమానాలు పొందాలని సూచించారు. వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తూ, ఉద్యమిస్తూ ప్రజల తరపున పోరాడుతూ బలోపేతం కావాలని చెప్పారు. శ్రీమతి పురందేశ్వరి ఇంకా ఏమన్నారంటే...

Published and Printed by G.R. RAVINDRA RAJU on behalf of Bharateeya Janata Party and Printed at Kamalavani Publicatiions D.No 28-29/1- 25, Kovelamudi vari street, Beside Swati Press, Suryaraopet, VIJAYAWADA, Pin-520002. Krishna Dist., A.P., Editor: G.R. RAVINDRA RAJU. Ph: 0866-2433977.



## నాపై గురతర బాధ్యతలు

నాపై గురతర బాధ్యతలు ఉన్నాయి. పార్టీని బలోపేతం చేయడం నా ఒక్కరి వల్లే సాధ్యం కాదు. ప్రతి కార్యకర్త నాకు సహకారం అందించినప్పుడే పార్టీ బలోపేతం సాధ్యం అవుతుంది. క్షేత్ర స్థాయిలో పార్టీని ప్రజలకు చేరువ చేసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. 2014 తర్వాత పార్టీని బలోపేతం చేసుకునేందుకు ఒంటరిగా వెళ్లాలని చాలా మంది సూచించారు. పార్టీని బలోపేతం చేసుకునే దిశగా ముందు కసరత్తు చేయాలని అధినాయకత్వం సూచించింది. ఎన్నికలకు ఐదారు నెలల సమయమే ఉంది. బూత్, మండల కమిటీలను బలోపేతం చేసుకోవాల్సి ఉంటుంది. పార్టీని బలోపేతం చేయడంతో పాటు.. రాజకీయంగా వేసే అడుగుల పైనా ఆలోచించాలి.

భాజపా ప్రజావాణిగా ఉండాలని పార్టీ నాయకత్వం పేర్కొంటుంది. ఏపీలో ప్రజావ్యతిరేక ప్రభుత్వం పాలిస్తోంది. ప్రజలంతా ఆందోళన, ఆవేదనలో ఉన్నారు. అనేక హామీలు ఇచ్చి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చారు. వైసిపి ప్రభుత్వం ఈ హామీలు అమలు చేశామని ప్రచారం చేసుకుంటున్నారు. నిజంగా ఈ హామీలు అమలుచేశారా అనేది అంశాల వారీగా ప్రజలకు మనం గుర్తుచేయాలి. రాష్ట్ర ఆర్థికవ్యవస్థను అస్తవ్యస్తం చేశారు. పది లక్షల కోట్లు అప్పులు చేసి ప్రజలకు పంచుతున్నారు. మళ్లీ ఒక చేత్తో ఇచ్చి, మరో చేత్తో రెట్టింపు వసూళ్లు చేస్తున్నారు. మద్యం డిస్టిలరీస్ అన్నీ అధికార పార్టీ పెద్దల సన్నిహితులకే ఇచ్చారు. మద్యం అమ్మకాల్లో పెద్ద ఎత్తున కుంభకోణం జరుగుతోంది.




## ఆందోళనకరంగా శాంతిభద్రతలు

సీఎం ఇంటి సమీపంలో అత్యాచారం జరిగినా న్యాయం జరగని పరిస్థితి. పదో తరగతి పిల్లవాడిని.. ఓ ఉపాధ్యాయుడిని పట్ట పగలు చంపేస్తోన్న ప్రభుత్వానికి పట్టని పరిస్థితి. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి పై ఆందోళన ఉంది. యాప్ నొక్కితే చాలు పోలీసులొచ్చేస్తారని సీఎం జగన్ చెప్పారు.. కానీ అలా జరుగుతోందా..? యువతకు ఉపాధి అన్నారు.. కానీ అలా జరగడం లేదు. వలంటీర్లు పర్మినెంట్ ఉద్యోగులు కారు.. వారిని కలుపుకుని ఉపాధి కల్పించామనే లెక్కలు వేసి చెబుతున్నారు. పెట్టుబడులు రావడం లేదు.. వచ్చిన పరిశ్రమలు ఉండడం లేదు. లూలూ, జాకీ వంటి కంపెనీలు పక్క రాష్ట్రాలకు తరలి వెళ్లిపోయాయి.

## వనరుల లూటీ

ఇసుక దందా భారీ ఎత్తున జరుగుతోంది. చెన్నైకి చెందిన ఒక సంస్థ కే ఇసుక రవాణా కాంట్రాక్టు కట్టబెట్టారు. ఇసుక తవ్వకాలు ఆపి, 18 కోట్లు కట్టాలని కోర్ట్ ఆదేశించింది. అన్నమయ్య ప్రాజెక్టు కూలిపోవడానికి ఇసుక మాఫియానే ప్రధాన కారణం. ఇసుక మాఫియా వల్ల పేదల జీవితాలు రోడ్డున పడ్డారు. నేడు నిర్మాణ రంగం పూర్తిగా కుదేలైంది. లక్షలాది భవన నిర్మాణ కార్మికులకు పనుల్లేవు. ఇసుక మాఫియాతో నేతలు జేబులు నింపుకోవడమే కాదు.. పేదల జీవితాలు ఛిద్రమవుతున్నాయి. ప్రజల సమస్యలపై పోరాడితేనే ప్రత్యామ్నాయ





శక్తిగా ఎదుగుతాం. పార్టీ పరంగా కార్యక్రమాలు చేస్తూనే, ప్రజా సమస్య లపై పోరాటం చేయాలి. జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయిలో అక్కడ సమస్యలపై స్పందించాలి.

## గ్రామాలు అచైతన్యం

సర్పంచులు పార్టీలకతీతంగా దారి మళ్లిన నిధుల కోసం ఆందోళన చేస్తున్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ఇచ్చిన నిధులు ప్రభుత్వం మళ్లించింది. రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్యలు అలాగే ఉన్నాయి. రాష్ట్రంలో ఎటు చూసినా సమస్య ల వలయమే. ప్రజల పక్షాన మనం నిలబడి... అడుగులో అడుగు వేస్తే బిజెపి ని విశ్వసిస్తారు. కేంద్రం ఏపీకి అనేక రకాలుగా సహకారం అందిస్తోంది. కేంద్రం నుంచే వచ్చే డెవల్యూషన్ ఫండ్స్ గతానికంటే చాలా ఎక్కువగా వస్తున్నాయి. 22 లక్షల ఇళ్లను ఎపికి కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తే 30 శాతం పూర్తిచేయలేదు. గత ప్రభుత్వం నిర్మించిన ఇళ్లకు రంగులు మార్చడంపై ఉన్న శ్రద్ధ.. ఇళ్ల నిర్మాణంపై పెట్టడం లేదు. ఇళ్లకు కేటాయించిన భూములు ఆలస్యం చేసి వాటిని అమ్మి ఇళ్ల నిర్మాణం చేస్తాననడం సమంజసం కాదు. కేంద్ర నిధులను రాష్ట్రం పక్క దోవ పట్టిస్తోంది.

## ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం

ఏపీ ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం అయింది. ఈవిషయాల పై అవగాహన పెంచుకుని మనం జనంలోకి వెళ్లాలి. అన్ని వర్గాల వారికి సమాన న్యాయం చేయాలనేదే మోడీ సిద్ధాంతాం. కేంద్రం అన్ని విధాలా సహకారం ఇచ్చినా అన్నింటినీ పక్కదారి పట్టించింది రాష్ట్రప్రభుత్వం. పంచ తీర్థ పేరుతో ఆర్థికంగా ఎదిగే కార్యక్రమం చేపట్టారు. రైతుకు కనీస మద్దతు ధర కల్పించిన ఘనత మోడీదే. మైనారిటీల కోసం అనేక పథకాలు అమలు చేశారు. గట్టి నిర్ణయాలు ద్వారా పాలన చేసిన ప్రధాని మోడీ మాత్రమే.

జమ్ము కాశ్మీర్ భారత దేశ భూభాగం లో అంతర్భాగం అని చేసి చూపారు. ట్రిపుల్ తలాక్ రద్దు, కామన్ సివిల్ కోడ్ విషయంలో అందరూ మద్దతు ఇవ్వాలి. బిజెపి ఇచ్చిన మాట కోసం నిలబడే పార్టీ. ఉమ్మడి పౌర స్మృతి ఉండాలని చెప్పాం.. ఇప్పుడదే చేస్తున్నాం. ఓటు బ్యాంకు రాజకీయాలు కాదు... దేశ అవసరాల కోసం పని చేస్తా అని మోడీ చెప్పారు. మోడీ అద్భుతమైన పాలనతో భారతదేశం కీర్తి విశ్వ వ్యాప్తం అయ్యింది. ఓట్ల కోసం రాజకీయం చేయనని మోడీ చెప్పారు. ఆస్ట్రేలియా ప్రధాని ప్రధాని మోడీని బాస్ అన్నారు. పపువా న్యూగినియా ప్రధాని మన ప్రధాని కాళ్లకు మొక్కారు. ఒకప్పుడు మా దేశమే రావద్దన్న అమెరికా ఇప్పుడు నరేంద్ర మోడీకి ఎర్ర తివాచి పరిచింది. ప్రపంచాన్ని విశ్వగురు స్థానంలో నిలిపిన మోడీ మనకు ప్రధానిగా ఉండడం మన అదృష్టం. అటువంటి మోడీ నాయకత్వంలో మనమంతా కలిసి నడుద్దాం. బిజెపి బలోపేతం చేసే దిశగా అందరూ అడుగులు వేయాలని కోరుతున్నాను.

♣♣♣

# ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా నిలపాలి

## భాజపా రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి వి.మురళీధరన్



రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భాజపాను ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా నిలవడానికి ముఖ్యనేతలందరూ కృషి చేయాలి. ఇటీవల హైదరాబాదులో జరిగిన దక్షిణాది రాష్ట్రాల పార్టీ ముఖ్య నేతల సమావేశం లో కూడా ఆంధ్రప్రదేశ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని పార్టీ నిర్ణయించింది. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అవినీతి అక్రమాలతో, ప్రజావిశ్వాసం కోల్పోయింది. వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై రాష్ట్రంలో బిజెపి చేసిన ఉద్యమాలు మరే పార్టీ చేయలేదు. రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం పూర్తిగా అన్ని రంగాల్లో వైఫల్యం చెందింది. ప్రజలు ప్రత్యామ్నాయ రాజకీయ శక్తి కోసం చూస్తున్నారు, ఈ అంశాలలో పార్టీ నేతలు ప్రజల పక్షాన నిలబడి మరిన్ని పోరాటాలు చేయడం ద్వారా రాష్ట్రంలో పార్టీ అభివృద్ధికి పనిచేయాలి.

### అనుకూల పరిస్థితులు

2019 సం.ఎన్నికల నాటికి నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చి ఐదు సంవత్సరాలు మాత్రమే ఐనకారణంగా, అప్పుడు ఉన్న ప్రత్యేక పరిస్థితులలో మన పట్ల మన వ్యతిరేక పక్షాలు చేసిన దుష్ప్రచారం వలన అనుకున్న ఫలితాలు సాధించలేక పోయాము. ఇప్పుడు ఆ పరిస్థితులు మారాయని 9 సంవత్సరాల ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ, బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాష్ట్ర ప్రయోజనాలు నిమిత్తం రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం వేల కోట్ల నిధులు మంజూరు చేయడం ద్వారా నరేంద్ర మోడీ కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రత్యామ్నాయ శక్తిగా ప్రజల హృదయాల్లో ఉందని దీనికి అనుగుణంగా మనం ప్రజల మద్దతు పొందాలని శ్రీ మురళీధరన్ పేర్కొన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక రోడ్డు మ్యాప్ నిర్ణయించుకుని, నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యలపై ఉద్యమాలు, పార్టీ కార్యక్రమాల విస్తరణ ద్వారా పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేయాలని, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ సంక్షేమ పథకాల మీద విస్తృత ప్రచారం క్షేత్రస్థాయిలో చేయాలని ఈ సమావేశాలకు వచ్చిన నేతలు అందరూ కూడా మీ మీ నియోజకవర్గాలలో ప్రత్యేక దృష్టితో నిరంతరము పనిచేసి, ప్రజా విశ్వాసం పొంది, బిజెపిని ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా తీసుకువెళ్లాలని శ్రీ మురళీధరన్ కోరారు.

♣♣♣

# పార్టీ భవిష్యత్ కార్యక్రమాలపై చర్చ

## మీడియాకు భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు శ్రీ పీవిఎన్ మాధవ్, విష్ణువర్ధన్‌రెడ్డి వెల్లడి



2024 ఎన్నికలలో బీజేపీ ఎలా వెళ్లాలనే దానిపైనా చర్చ సాగిందని భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు శ్రీ పీవిఎన్ మాధవ్, శ్రీవిష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. పదాధికారుల సమావేశంలో జరిగిన అంశాలపై మీడియాకు వివరించారు. ప్రజాఉద్యమాలతో పాటు, పార్టీ కార్యక్రమాలు ఏ విధంగా చేపట్టాలో చర్చించడం జరిగిందన్నారు. మోడీ పాలనలో ఏపీకి చేసినసాయం, అభివృద్ధి అంశాల ను మరింత ముందుకు తీసుకెళతామన్నారు. వైసీపీ నెరవేర్చని ఎన్నికల హామీలపై ఆధారాలతో ప్రజలకు వివరించేలా కార్యాచరణ ఉంటుందని చెప్పారు.

### శాంతి భద్రతలు రోజురోజుకు క్షీణిస్తున్నాయి : పివిఎన్ మాధవ్

రాష్ట్రంలో శాంతి భద్రతలు రోజురోజుకు క్షీణిస్తున్నాయి. కొంత మంది పోలీసులు అధికార పార్టీ నేతలకు కొమ్ము కాస్తున్నారు. ప్రతిపక్ష నాయకులను, కార్యకర్తలపై దాడులు జరుగుతున్నా జగన్ చోద్యం చూస్తున్నారు. విజయనగరంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిని దారుణంగా హత్య చేయడం దుర్మార్గం. కారు ప్రమాదంచేసి, ఈడ్చుకెళ్లి చంపడం అంటే.. ప్రభుత్వం తీరుకు నిదర్శనం. అనేక ప్రాంతాలలో హత్యలు , దాడులు సంఖ్య పెరిగిపోతున్నా.. చర్యలు లేవు. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అసాంఘిక శక్తులు పేట్రేగిపోతున్నాయి. ఇటువంటి ఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ డిమాండ్ చేస్తుంది. వాలంటీర్ల వ్యవస్థలో జరుగుతున్న ఘోరాలపై పవన్ కళ్యాణ్ ప్రస్తావించారు. ఇటువంటి వారిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలి. స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా వాలంటీర్ల వ్యవస్థతో వైసీపీ నాయకులు బెదిరించారు. ప్రతిపక్ష పార్టీ సానుభూతి పరుల ఓట్లను తొలగించడంలో వాలంటీర్ల వ్యవస్థను వాడుతున్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొత్త వ్యవస్థల వల్ల ఆపార్టీకి మాత్రమే మేలు చేసేలా చేసుకుంటున్నారు. సచివాలయ సిబ్బంది జీవితాలు త్రిశంకు స్వర్గంలో ఉన్నాయి. వాలంటీర్లకు ఐదు వేలు ఇచ్చి రాష్ట్ర

ప్రభుత్వం వారిని శ్రమ దోపిడీ చేస్తుంది. జగన్ తన స్వలాభం కోసం ప్రభుత్వం నిధులును వినియోగిస్తున్నారు. ఆపార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, మంత్రులకు కూడా కనీస అధికారాలు లేకుండా లేవు. అందుకే వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఇతర పార్టీల వైపు చూస్తున్నారు. విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షులు కూడా ఆత్మాభిమానం లేని చోట ఉండనని బయటకు వచ్చారు. వైసీపీ ప్రభుత్వ విధానాలపై ఛార్జిషీటు కొనసాగిస్తాం. అనేక అంశాల పై ప్రజల్లోకి వెళ్లి... బీజేపీ పోరాటాలు చేస్తుంది. భవిష్యత్‌లో బీజేపీ ఏపీలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతుంది. వాలంటీర్ల విషయంలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు అవాస్తవమైతే ప్రభుత్వం విచారణ చేసి వాస్తవాలు వివరించాలి. ప్రతిపక్ష నేతలు ఏది అడిగినా.. వైసీపీకి ఎదురు దాడి చేయడం సహజంగా మారిపోయింది..

## ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాం : విష్ణువర్ధన్ రెడ్డి

రాష్ట్ర అధ్యక్షురాలు పురంధరేశ్వరి రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా, గోదావరి ప్రాంతాలలో పర్యటిస్తారు. ఏపీ ప్రభుత్వ తీరుపై యన్జీటీ, కాగ్, గృహనిర్మాణ శాఖ, రైల్వే శాఖ లు జగన్ ప్రభుత్వ విధానాలపై ఆక్షేపణ వ్యక్తం చేశాయి. ఇసుక దొరకకుండా లక్షల కార్మికుల జీవనోపాధి దెబ్బ తీశారు. ఆ తర్వాత ఒకే సంస్థకు కాంట్రాక్టు కట్టబెట్టి కొత్త తరహా దోపిడీ చేశారు. కేంద్రం పేదలకు ఇళ్లు ఇస్తే. .. రాష్ట్ర ప్రభుత్వం నిర్మించకుండా మోసం చేస్తోంది. పేదల కోసం భూసేకరణ చేసిన స్థలాల్లో నిర్మాణం చేయకుండా నిలిపి వేశారు. మిగులుభూమి లో నిర్మాణాలు చేయకుండా, కొత్త గా పేదలకు భూములు ఇస్తా మని ప్రకటన చేశారు. తద్వారా పేదల పేరు చెప్పి వేల కోట్లు అధికార పార్టీ నాయకులు దోచుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా భూములు అమ్మకానికి చేస్తున్న ప్రయత్నాన్ని విరమించుకోవాలి. మద్యం పేరుతో పేదలను ప్రభుత్వం దోపిడీ చేస్తుంది. ఆ డబ్బుతో ఎన్నికలలో ఓట్లు కొనేందుకు కుట్ర చేస్తుంది. నవరత్నాలే కాదు.. తొమ్మిది వందల అంశాల్లో ఈ ప్రభుత్వం దగా చేసింది. రైతులకు సంబంధించి పది అంశాలపై నమ్మబలికింది. ధరల స్థిరీకరణ అన్న జగన్.. ఎక్కడైనా డబ్బులు డిపాజిట్ చేశారా చెప్పాలి. ఏపీలో అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. దేశంలోనే ఆత్మహత్యల జాబితాలో ఏపీ అగ్రభాగాన ఉందంటే జగన్ సిగ్గుపడాలి. పేదల సొమ్ములు తీసుకుని.. వాళ్లకే డబ్బులు ఇచ్చి ఉద్ధరిస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారు. పారిశ్రామిక వాడల్లో ప్రమాదాలు జరిగితే ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఇన్సూరెన్స్, పరిశ్రమల యజమానుల నుంచి డబ్బులు తీసుకుని ఇస్తుంది. ప్రభుత్వ వైఫల్యాలపై అంశాల వారీగా ప్రజలకు వివరించేలా అన్ని నియోజకవర్గాల్లో పర్యటన చేసేలా కార్యక్రమాలు చేపడతాం. మీడియా సమావేశంలో లక్ష్మీపతి రాజా తదతరులు పాల్గొన్నారు.

♣♣♣



# రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచిన వైకాపా



● మీడియా సమావేశంలో శ్రీ మతి దగ్గుబాటి పురందేశ్వరి

వైకాపా ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను అవినీతి, అంధకార, అప్పుల ప్రదేశ్‌గా మార్చేసిందని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీ మతి దగ్గుబాటి పురందేశ్వరి ఆరోపించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఇలా ప్రసంగించారు. ఎపి విభజన జరిగిన తరువాత స్వర్ణాంధ్ర కావాలని కోరుకున్నాం. నేడు అప్పుల ఆంధ్రగా, అంధకార ఆంధ్రప్రదేశ్‌గా మారింది. విభజన నాటికి ఎపి పై 97వేల కోట్ల భారం ఉంది. టిడిపి అధికారం కోల్పోయే సమయానికి 3లక్షల 62వేల 370 కోట్ల భారం ఉంది. అంటే ఐదేళ్ల టిడిపి పాలనలో 2,65,365 కోట్లు అప్పు చేశారు. నలభై వేలకోట్లు కాంట్రాక్టర్‌లకు బిల్లులు బకాయిలు ఉన్నాయి. వైసిపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి జులై వరకు చేసిన నాలుగేళ్లల్లో చేసిన అప్పులు 7,14,631 కోట్లు. ఇందులో 2లక్షల 39వేల 716 కోట్లు అధికారికంగా, 4లక్షల 74వేల 315 కోట్లు అనధికారికంగా అప్పు తెచ్చారు. ఈ అనధికార అప్పే నేడు ఎపి అభివృద్ధికి నిరోధకంగా మారింది. లిక్కర్ బాండ్స్ ద్వారా, ప్రభుత్వ ఆస్తులు తనఖా పెట్టి తెచ్చారు. ఉద్యోగులను తాకట్టు పెట్టి, ప్రభుత్వ సంస్థలను పెట్టి అప్పులుచేశారు. గ్రామ పంచాయతీ నిధులు మళ్లించారు. స్టేట్ డిజార్డర్స్ ఫండ్ కూడా మళ్లించేశారు. సింకింగ్ ఫండ్ ను వదిలి పెట్టలేదు. ఉద్యోగుల పి.ఎఫ్ నుంచి, ఇ.యస్.ఐ నుంచి, జనరల్ పిఎఫ్ నుంచి ఇలా అనేక మార్గాల్లో అనధికారికంగా 4,74,315 కోట్లు తెచ్చారు. రాష్ట్రానికి 90 వేలకోట్లు వరకు ఆదాయం ఉంది. మొత్తం మీద లక్షా పాతిక వేల ఆదాయం ఎపికి ఉంది. తీసుకున్న అప్పులకు యాభై వేలకోట్ల రూపాయలు





వడ్డీ కింద కడుతున్నారు. అనధికారికంగా తీసుకు వస్తున్న అప్పుల పై జగన్మోహన్ రెడ్డి శ్వేత పత్రం విడుదల చేయాలి. ఇష్టం వచ్చి నట్లు అప్పులు చేసి ప్రజలకు ఏమి మేలుచేస్తున్నారు. మద్యంపై రాబో యే ఆదాయం చూపి అప్పు తేవడం దేశంలో ఎక్కడా చూడ లేదు. ప్రభుత్వం ఆస్తులను తనఖా పెట్టి డబ్బులు తేవడం చూస్తే జగన్మోహన్ రెడ్డి తీరు అర్ధం అవుతుంది. టిడ్కో ఇళ్లను పూర్తి చేసి ఇవ్వకుండా పేదలను ఇబ్బందులు పెట్టారు. కేంద్రం ఇచ్చిన నిధులు దారి మళ్లించి... అప్పు చేసి కడతారంట. కాంట్రాక్టర్ లకు డబ్బులు చెల్లించక పోవడంతో వారు పనులు చేసే పరి స్థితి లేదు. అప్పులు తెచ్చి పనులు చేసిన కాంట్రాక్టర్ లు వడ్డీలు కట్టలేక ఆత్మహత్య లు చేసుకున్నారు.

## సర్పంచులకు అన్యాయం

గ్రామ సర్పంచ్‌ను ప్రజలు ఎన్నుకుంటే వారికి విలు వ లేకుండా చేశారు. సర్పంచ్‌లు అప్పు చేసి గ్రామ సచి వాలయాలు కట్టారు. వారికి ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని వైసిపి సర్పంచ్ లే చెబుతున్నారు. సర్పంచ్‌ల ఖాతాల్లో వేసిన డబ్బు లను మళ్లించిన ఘతన జగన్మోహన్ రెడ్డి దే. పార్టీలకు అతీతంగా నేడు సర్పంచ్ లు ఒకే వేదిక పైకి వచ్చి పోరాటం చేస్తున్నారు. ప్రభు త్వ ఉద్యోగులకు రావాల్సిన బెన్ ఫిట్ లు ఇవ్వకుండా నిధులు మళ్లించారు. పదవీ విరమణ చేసిన ఉద్యో గుల కు భరోసా లేకుండా చేశారు. అసలు జీతాలు ఎప్పుడు ఇస్తారో కూడా తెలియని పరిస్థితి. రాష్ట్రంలో అనేక రోడ్ల దుస్థితి చూస్తే ఆవేదన కలుగుతుంది. సోషల్ మీడియా లో పోస్ట్ లు పెడుతున్నా ప్రభుత్వం లో చలనం లేదు. ఎపి హైకోర్టు లో రెండు లక్షల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఎపి నుంచే 11,348 కోర్టు ధిక్కార కేసులు ఉన్నాయి. ఇంత దుర్భరం గా రాష్ట్ర ఆర్ధిక పరిస్థితి ఉంది. బిజెపి ప్రభుత్వం జగన్ కు అండగా ఉందనేది అపోహ మాత్రమే. అధికారికంగా తీసుకున్న అప్పుల వరకే కేంద్రం బాధ్యత. అనధికార అప్పులకు కేంద్రానికి సంబంధం లేదు. ఆర్థిక వ్యవస్థ పై జగన్ ప్రభుత్వాన్ని కేంద్రం హెచ్చరిస్తూనే ఉంది. ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాక్కుం టున్నారు. ఈ అంశాలను మంత్రి నిర్మలా సీతారామన్ గారికి వివరిస్తాం.

పొత్తుల విషయం మా కేంద్ర నాయకత్వం చూసు కుంటుంది. సరైన సమయంలో సరైన నిర్ణయం మా పార్టీ పెద్దలు తీసుకుంటారు. జనసేన మా మిత్ర పక్షం... పోన్ లో మాట్లాడాను. త్వరలో అవకాశం బట్టి కూర్చుని మాట్లాడుకుంటాం. నిన్న యన్డిఎ సమావేశం 36పార్టీలతో ఢిల్లీలో జరిగింది. బెంగుళూరులో జరిగిన సమావేశం లో విభిన్న సిద్దాంతాల పార్టీ లు కలిశాయి. ఖర్గే దేశంకోసం కాకుండా బిజెపి ని ఓడించడానికి వచ్చామని చెప్పారు. 1975లో ఎమర్జెన్సీ ద్వారా ప్రజాస్వామ్యం ఖూని అయిన విషయం ఎవరూ మరచిపోలేదు.

♣♣♣

# వైకాపా పట్ల ప్రజల తీవ్ర అసంతృప్తి

## విశాఖ ఉత్తరాంధ్ర జోన్ సమావేశంలో శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి



విశాఖపట్నం : వైకాపా వ్యతిరేక విధానాలతో ప్రజలు తీవ్ర అసంతృప్తి లో ఉన్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి గారు విమర్శించారు. భాజపా ఉత్తరాంధ్ర జోన్ సమావేశం విశాఖలో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన శ్రీమతి పురందేశ్వరి మాట్లాడుతూ, వైకాపా ప్రభుత్వానికి పాలన చేతకాక బటన్‌లు నొక్కుతూ ప్రజా ధనాన్నా వృధాచేస్తూ, అవినీతికి పాల్పడుతూ, కబ్జాలను ప్రోత్సహిస్తూ, శాంతిభద్రలను అదుపుచేయలేక ప్రజలను నానా ఇబ్బందులు పెడుతుందని ఆరోపించారు. ఇంకా అమె ఇలా అన్నారు. నా రాజకీయ ప్రస్తానం అనూహ్యంగా ప్రారంభం. అనుకోకుండా 2014 లో రాజకీయాలలోకి వచ్చాను.  మా తండ్రిగారు నందమూరి తారక రామారావు ఆశీస్సులు వెన్నంటి వున్నాయి అని భావిస్తా. పార్టీ అగ్రనాయకత్వంకి ధన్యవాదాలు. వారి విశ్వాసం ఒమ్ము కాకుండా కార్యకర్తలు అందరి సహకారంతో పనిచేస్తాను. నేను కూడా ఒక కార్యకర్తగా పనిచేస్తాను. అనూహ్య స్వాగతం పలికారు. విశాఖతో నా అనుబంధం ఈనాటిది కాదు. బీజేపీ దేశం అభివృద్ధికోసం నిరంతరం కృషి చేసే పార్టీ. సబ్ కే సాత్ సబ్ కే వికాస్ అంటూ అందరికీ సంక్షేమం అందించడం లక్ష్యం. ప్రత్యేక ఏపీకి అన్ని రకాల సహకారం అందిస్తూ వుంది. పేద ప్రజలు సంక్షేమంకి పెద్ద పీట. ఏపీకి ఏమి చేయలేదు అనే దుష్ప్రచారాన్ని మొదటి మీడియా సమావేశంలో ఖండిస్తూ వివరణ ఇచ్చాను. . కేంద్ర ప్రభుత్వం అందించిన సహాయాన్ని తన వారి జేబులో వేసుకున్నారు. వైకాపా హయాంలో అప్పులు రూ.11.77 లక్షల కోట్లకు చేరాయి. ఉత్తరాంధ్ర అన్ని జిల్లాల్లో ఇళ్ళు కేటాయింపు చేయడం జరిగింది. దీనిపై వైసీపీ శ్వేత పత్రం విడుదల చేయాలి. రెండు రోజులు క్రితం మంత్రి ఇచ్చిన సమాధానం కేవలం 21వేల ఇల్లు మాత్రమే నిర్మాణాలు చేశారు అని వెల్లడి. ప్రతి ఇంటికి 1,80,000/- కేంద్ర ప్రభుత్వం ఇస్తోంది. మౌలిక సదుపాయాలు తో అభివృద్ధి పారిశ్రామిక అభివృద్ధి రాష్ట్ర అభివృద్ధి. రైల్వే కొత్తవలస 18,40 కోట్ల రూపాయలు తో డబ్లింగ్. వెయ్యి కోట్లు రూపాయలు తో విజయనగరం,కూనేరు మూడవ లైన్. 1900 కోట్ల రూపాయలు తో ఒడిస్సా లో మూడవ లైన్. మర్రి వలస లో ఏపీ ప్రభుత్వం భూమి కేటాయింపు రైల్ జోన్ కి. ఆరు లైన్ లు రోడ్ లు..6,300 కోట్ల రూపాయలు భోగాపురం లైన్ కి కేటాయింపు చేశామన్నారు. వైకాపా రాష్ట్రంలో ఎన్ని  ఎన్ని రోడ్ లు నిర్మించిందో చెప్పాలని ప్రశ్నించారు? జాతీయ స్థాయి విద్యా సంస్థలు ఐఐఎం, పెట్రోలియం, గిరిజన యూనివర్సిటీ, హెచ్ పీ సీ యల్ ఎక్స్ టెన్షన్, ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటుచేసినట్లు చెప్పారు.  అట్టహాసంగా పెట్టుబడులు సమావేశం నిర్వహించారని...ఎంత వరకు పెట్టు బడులు వచ్చాయని ప్రశ్నించారు.  టూరిజం అభివృద్ధి లేదు. స్థానిక భూములను చుక్కలు భూములుగా చూపించి ల్యాండ్ మాఫియా కబ్జా చేస్తుందని విమర్శించారు. అమృత పథకంలో భాగం గా ఈ ప్రాంత ప్రజలకి మంచి నీళ్ళు అందించే ఉద్దేశ్యంతో కోట్లు రూపాయలు

కేటాయించాం. ఎకనామిక్స్ జోన్,మెడ్ టెక్ పార్క్, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ని గాలి కి వదిలేసిన పరిస్థితి.. పాదయాత్ర సమయం లో హామీ ఇచ్చారు. మైనింగ్ అవినీతిగా తవ్వి జేబు లు నింపుకునే పరిస్థితి. శాంతి భద్రతలు విషయంలో ఎంపీ ఇంట్లో దుండగులు చొరబడినా రక్షించే నాథుడే లేడు. సామాన్య ప్రజలకు దిక్కెవరు... మహిళల పై దాడులు పెరిగిపోతున్నాయని..15 సం.బిడ్డని పెట్రో లు పోసి నిప్పు అంటించిన పట్టించుకునే పరిస్థితి లేదు. ఏడు సార్లు విద్యుత్ చార్జీలు పెంచి పేద ప్రజలు పై భారం మోపారని విమర్శించారు. స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల సంక్షేమం భాజపా బాధ్యతగా పేర్కొన్నారు. ఎలా అయితే లాభదాయకంగా ఉంటుందో అదే విధంగా వెళ్తామన్నారు.

విశాఖలో పర్యటన

గాజువాక:-రాష్ట్ర భాజపా అధ్యక్షురాలుగా బాధ్యతలు స్వీకరించాక తొలిసారిగా దగ్గుబాటి పురందేశ్వరి గాజువాక విచ్చేసారు. ముందుగా పాత గాజువాక కూడలిలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆమె ఆవిష్కరించారు. అనంతరం చినగంట్యాడ పద్మశ్రీ ఫంక్షన్ హాల్లో జరిగిన బూత్ అధ్యక్షులు,శక్తి కేంద్ర ప్రముఖ్ ల సమావేశానికి హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసిన తర్వాత మహనీయుల చిత్ర పటాలకు పుష్పాంజలి ఘటించారు. నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ ఇంతమంది కార్యకర్తలను చూస్తుంటే పార్టీకి కొండంత బలం.చేకూరినట్లయిందన్నారు. దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం దేశాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తుందన్నారు. ఏపీలో పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలని ఆ దిశగా కార్యకర్తలు పని చేయాలని సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు అండగా ఉంటామని చెప్పారు. వారు కోరేవిధంగా తాము కేంద్రానికి కొన్ని సూచనలు చేశామని తెలిపారు.

విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. పారిశ్రామిక ప్రాంతంలోని ఆయా పరిశ్రమల కార్మిక నేతలు ఆమెకు వినతిపత్రాలు అందజేశారు. బీజేపీ నేతలు పురందేశ్వరి గారి



ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీ శ్రీ జీవీఎల్ నరసింహారావు, మాజీ ఎమ్మెల్యే శ్రీ విష్ణుకుమార్ రాజు,జిల్లా అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర, వేటుకూరి సూర్యనారాయణ రాజు,పుట్టా గంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# వైకాపాది దోపిడి ప్రభుత్వం



## గుంటూరులో కోస్తాంధ్ర జోన్ సమావేశంలో దగ్గుబాటి పురందేశ్వరి

గుంటూరు : వైకాపా ప్రభుత్వం పేదలకు రావాల్సిన నిధులను దోచుకుంటుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి గారు తెలిపారు. గుంటూరులో భాజపా కోస్తాంధ్ర జోనల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా దగ్గుపాటి పురందేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో పురందేశ్వరి మాట్లాడుతూ ఏపీకి కేంద్రం ఎందో ఆదరంగా నిధులు, ప్రాజెక్టులు కేటాయిస్తోందని పురందేశ్వరి పేర్కొన్నారు. కాని ఏమీ చేయలేదని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అత్యధిక ఇళ్లు ఏపీకి కేంద్రం కేటాయించిందన్నారు. ఒక్కో ఇంటికి లక్షా 80 వేలు డబ్బులు కేంద్రం ఇస్తుందని, రాష్ట్రంలో నిర్మించిన ఇళ్లపై వైకాపా ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వ సంస్థలు మంజూరు చేసి ప్రారంభించామన్నారు. ప్రభుత్వం భూమి ఇచ్చి నిర్మించే వరకూ తాత్కాలిక భవనాల్లో తరగతులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎన్నోప్రతిష్టాత్మక విద్యా సంస్థలు ఏపీలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయన్నా రు. రాష్ట్రంలో కొత్త వైద్య కళాశాలలకు సగం నిధులు కేంద్రం ఇస్తోందన్నారు. గురజాల వైద్య కళాశాల పనులు చివరి దశకు చేరుకున్నాయన్నారు. విజయవాడ బై-పాస్ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో జాతీయ రహదారులు అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. రైల్వే అనుసంధానంలో భాగంగా కొత్త లైన్ల నిర్మాణం, డబ్లింగ్, విద్యుదీకరణ పనులు చేపట్టిందన్నారు. అమరావతిని స్మార్ట్ సిటీగా ప్రకటించి రెండు వేల కోట్లకు పైగా నిధులు కేటాయించా మన్నారు. రాజధానిగా అమరావతికి కేంద్రం కట్టుబడి ఉందని ప్రత్యేకంగా చెబుతున్నారని తెలిపారు. చీరాలలో కిరణ్ అనే దళితుడిని, బాపట్ల జిల్లాలో బీసీ విద్యార్థిని ఎలా చంపారో చూశామన్నారు. రాష్ట్రంలో దళితులు, వెనుకబడిన వర్గాలపై రోజూ దాడులు జరుగుతున్నాయన్నారు. వైకాపా పాలనలో రాష్ట్రానికి కొత్తగా ఒక పరిశ్రమ వచ్చిందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో వైకాపా నేతలు ఇష్టారాజ్యంగా ఇసుక మైనింగ్ చేస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం పేరు మార్పుతో ప్రభుత్వం ఏం సాధించిందన్నారు. రాష్ట్రంలో కొత్తగా వచ్చిన ఐదు వైద్య




కళాశాలల్లో పేమెంట్ సీట్లు పెట్టి అమ్ముకోవటానికి యత్నాలు చేస్తున్నారని తెలిపారు. విద్యుత్ చార్జీలతో రకరకాలుగా భారాలు మోపుతున్నారని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ వద్దని రాష్ట్ర ప్రభుత్వం చెప్పిందన్నారు. ఆర్ 5 జోన్లో ఇళ్ల నిర్మాణం విషయంలో పేదలు, అమరావతి రైతులు ఇద్దరికీ న్యాయం జరగాలన్నారు. పొత్తుల విషయం మా అగ్ర నాయకత్వం నిర్ణయిస్తుందన్నారు. రాష్ట్రంలో దొంగ ఓట్లపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామన్నారు. వచ్చే నెల 10వ తేదిన సర్పంచ్‌ల సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని, వారి సమస్యలపై బిజేపీ గళం వినిపిస్తామన్నారు. సమావేశంలో కేంద్ర మాజీమంత్రి సుజనాచౌదరి, జిల్లా అధ్యక్షులు పాటిబండ్ల రామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోస్తాంధ్ర జోనల్ ఇంఛార్జి వి ష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రా శివన్నారాయణ, వల్లూరు జయప్రకాష్ నారాయణ, సుధాకర్ యాదవ్, సురేష్ రెడ్డి, తోట రామకృష్ణ, సామంచి శ్రీనివాస్ లక్ష్మీపతిరాజా తదితరులు పాల్గొన్నారు.

అపూర్వ స్వాగతం

రాష్ట్ర భారతీయ జనతాపార్టీకి సారధ్యం వహించి తొలిసారి గుంటూరుకు వస్తున్న దగ్గుపాటి పురందేశ్వరికి బిజెపి శ్రేణులు అపూర్వ స్వాగతం పలికాయి. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరిగారికి ఖాజా టోల్ గేట్ వద్ద మాజీ కేంద్రమంత్రి సుజనాచౌదరి, జిల్లా అధ్యక్షులు పాటిబండ్ల రామకృష్ణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోస్తాంధ్ర జోన్ ఇంచార్జి విష్ణువర్ధన్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రా శివన్నారాయణ కేంద్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వల్లూరు జయప్రకాష్ నారాయణ, రాష్ట్ర అధికార ప్రతినిధి చందు సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ యాదవ్, ట్రేడర్స్ సెల్ రాష్ట్ర కన్వీనర్ తోట రామకృష్ణ ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా ఖాజా టోల్ గేట్ నుండి భారీ కార్లతో ర్యాలీ వాసవి మార్కెట్ వద్ద యువమోర్చా అధ్యక్షుడు మైలా హరికృష్ణ, తాను చింతల అనిల్ కార్యకర్తలు స్వాగతం పలికి బైక్ లతో కార్లతో ర్యాలీగా పెద్దయె-ఎత్తున రింగ్ రోడ్డు లోని సిద్దార్థ గార్డెన్స్ వరకు నిర్వహించారు. అక్కడ బిజెపి మహిళా నాయకులు మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున నుదుట తిలకం దిద్ది పూలతో హారతులతో ఘన స్వాగతం పలికారు.



# వైకాపా అన్ని రంగాల్లో విఫలం



## రాజమండ్రి గోదావరి జోన్ సమావేశంలో దగ్గుబాటి పురందేశ్వరి

రాజమహేంద్రవరం : వైకాపా ప్రభుత్వం అన్ని విధాలుగా పాలనలో విఫలమైందని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరిగారు వ్యాఖ్యానించారు. గోదావరి జోన్ సమావేశానికి హాజరై న సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. పోలవరం పునరావాస ప్యాకేజీ విషయంలో ఏపీ ప్రభుత్వం సరైన గణాంకాలు కేంద్రానికి ఇవ్వటం లేదన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు సమస్యలు పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కేంద్ర నాయకత్వం ఎక్కడి నుంచి పోటీ చేయమని చెప్తే అక్కడి నుంచి తాను పోటీ చేస్తానని పురందేశ్వరి తెలిపారు. జనసేనతో పొత్తు కొనసాగుతుందని స్పష్టం చేశారు. మిగిలిన పొత్తులపై కేంద్ర నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పేదల కోసం 22 లక్షల ఇళ్ళు కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. లక్షలు ఇళ్ళు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణం ఎంతవరకు చేసిందో, పేదలకు అందించిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పేదలు దుర్భరమైన పరిస్థితులలో జీవితం గడుపుతున్నా ఇల్లు ఇవ్వలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఇంటి నిర్మాణాలకు ఇచ్చిన కేంద్ర నిధులు ఏమయ్యాయో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి ఇచ్చిన విభజన హామీలను కేంద్రం అమలు చేస్తూ వచ్చింది. జాతీయ విద్యా , వైద్య సంస్థలను నిర్మాణాలను పథకాలను అమలుచేసింది. డ్రెడ్జింగ్ కార్పొరేషన్ అంతర్వేదిలో 1800 కోట్లతో మంజూరు చేసింది. మౌలిక సదుపాయాలలో భాగంగా జాతీయ రహదారులను అభివృద్ధి చేసాం. భద్రాచలంలో టూ కొవ్వూరు రైల్వే లైన్ మంజూరు. కాకినాడ – పిఠాపురం మెయిన్ రైల్వే లైన్ మంజూరు. కాకినాడ స్మార్ట్ సిటీ లో నిధిలిచ్చామన్నారు. కుళాయిలకు ఇచ్చిన పథకాన్ని కనీసం అమలు చేయలేని స్థితిలో ఏపీ ప్రభుత్వం వుంది. కేంద్ర నిధులను రాష్ట్ర ప్రభుత్వం డైవర్ట్ చేస్తుంది. స్థానిక సంస్థలను నిర్లక్ష్యం చేస్తోంది. కేంద్రం నిధులను రాష్ట్రం దారి మళ్లిస్తోందని పురందేశ్వరి ఆరోపించారు. పంచాయతీలను నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. నిధుల దారి మళ్లింపుపై సర్పంచులు పార్టీలకతీతంగా తమ మద్దతు కోరిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్త ధర్నాలకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. పేదల వికాసం, అభివృద్ధే బీజేపీ లక్ష్యమని ఆమె అన్నారు. రాష్ట్రానికి కేంద్రం పూర్తి మద్దతు గా నిలిచిందని చెప్పారు. గోదావరి జిల్లాలు, రాష్ట్రానికి కేంద్రం పలు సంస్థలు కేటాయించిందని, కేంద్రం నిధులు ఏమయ్యాయో వైసీపీ ప్రభుత్వం చెప్పాలని నిలదీశారు. వైసీపీ పాలనలో మట్టి మాఫియా, ఇసుక మాఫియా చెలరేగిపోతోందని,



చిన్న కాంట్రాక్టర్లు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి తీసుకొచ్చారని ఆరోపించారు. ఇక్కడ అవ భూములను పేదలకు ఇస్తారా. మడ అడవులు భూములు ఇళ్లపట్టాలిస్తారా ? ఏ రకంగా జగన్ ప్రభుత్వం రైతుల పక్షపాతో చెప్పాలి. ప్రజల్ని మోసం చేయడమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తుంది. ఆవ భూముల్లో అవకతవకలకు, మడ అడవులు నరికి వేతకు పాల్పడినట్లు ఆరోపించారు. మూడు వేల కోట్ల ధరల స్థిరీకరణ ఏర్పాటు చేశారా అని ప్రశ్నించారు. పిఠాపురం వంతెనపై శీతకన్ను వేయడంవల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యమని చెపా-ఎరు. 17న రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సమస్యలపై భారీ సభ ఉంటుందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం ఇప్పటికీ కట్టుబడి ఉందని పురందేశ్వరి చెప్పారు. ఎస్సీ, బీసీలపై దాడులు.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం... దొంగ ఓట్లతో ఎన్నికల్లో గెలవాలని చూడటం దుర్మార్గం అని పురందేశ్వరి అన్నారు.



# రాయలసీమకు వైకాపా తీవ్ర ద్రోహం

## ప్రొద్దుటూరులో రాయలసీమ జోన్ సమావేశంలో దగ్గుబాటి పురందేశ్వరి



ప్రొద్దుటూరు : విభజన తరువాత ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ కేంద్రం సంపూర్ణ సహకారం అందించినా... రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి విమర్శించారు. బీజేపీ రాయలసీమ జోనల్ సమావేశాలు ప్రొద్దుటూరులో జూలై 23న జరిగాయి. ఈ సమావేశాలకు విచ్చేసిన శ్రీమతి పరందేశ్వరి మీడియాను ఉద్దేశించి ఇలా ప్రసంగించారు.....మా తండ్రి స్వర్గీయ ఎన్టీఆర్ రాయలసీమకు దత్తపుత్రుడిగా ప్రకటించుకున్నారు. అందువల్ల నేను అధ్యక్షురాలిగా ఎన్నిక కాగానే మొద టగా రాయలసీమలో కార్యకర్తలతో కల వడానికే వచ్చాను. బీజేపీ చేసిన సంక్షేమాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లడం కార్యకర్తల ప్రధాన లక్ష్యం. కేంద్రం అందిస్తున్న నిధులు, సహకారం రాష్ట్ర ప్రజలకు వైసీపీ ప్రభుత్వం అంది స్తోందా ? రాష్ట్రానికి 22 లక్షల గృహాలు కేంద్రం మంజూరు చేస్తే గత ప్రభుత్వం కట్టిన మూడు లక్షల గృహాలకు రంగులు మార్చడంలో ఉన్న శ్రద్ధ నూతన గృహ నిర్మాణాలపై ఈ ప్రభుత్వానికి లేదు. ఎన్నికల ముందు దశలవారీగా మద్యపాన నిషేధమని చెప్పి ఏకంగా మద్యపానంతోనే నేడు వారి జేబులు నింపుకుంటున్నారు. రాష్ట్రంలో మహిళలు ఇబ్బందులు పడుతున్నా ఈ ప్రభుత్వం మద్యపానాన్ని ఆదాయ వనరుగా మార్చుకోవడం దారుణం. మైనింగ్ యజమానుల మీద అక్రమ కేసులు బనాయించి వాటిని మూయించి తన అనుయాయులకు కట్టబెట్టుకున్నారు. రాష్ట్రంలో పంచాయతీ లకు 14, 15వ ఆర్థిక సంఘం కింద కేంద్రం నేరుగా నిధులు విడుదల చేస్తే వాటిని రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించిందిజ రాయలసీమ కరువు ప్రాంతమని ఇక్కడ ప్రతి నీటిబొట్టును ఒడిసిపట్టుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. పోతిరెడ్డిపాడు తూముల విస్తరణ గానీ గాలేరు–నగరి, హంద్రీనీవా ప్రాజెక్టులను గానీ పట్టించుకోలేదు. . గుండ్రేవుల, సిద్ధేశ్వరం అలుగు, వేదవతి ప్రాజెక్టులు రాయలసీమ ప్రజల చిరకాల కల అని వాటిని నేరవేర్చలేదు. రాయలసీమ ఎత్తిపోతల పథకం కింద రూ.780 కోట్లు కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేసినా అక్కడా 18 శాతం పనులు జరగలేదు. అన్నమ్మయ్య డ్యామ్ గేటు కొట్టుకుపోతే ఇంత వరకు రాష్ట్ర ప్రభుత్వం మరమ్మత్తులు చేయలేదు. ఈ డ్యామ్ తెగి సర్వం కోల్పోయిన వారికి మూడునెలల్లో శాశ్వత ఆవాసం




కల్పిస్తామని చెప్పి నేటికీ ఒక్క గృహాన్ని కూడా పూర్తి చేయలేదు. గండికోట నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వలేదు. కేంద్రంతో పనిలేకుండా స్టీల్ ప్లాంటు నిర్మిస్తామని చెప్పి రాయల సీమ యువత ను మోసం చేశారు. ప్రభుత్వం చర్యలతో రాయలసీమలో ఉన్న పరిశ్రమలు బయటి ప్రాంతాలకు వెళుతున్నాయి. నేషనల్ హైవేలకు వేల కోట్లు మంజూరు చేసిన ఘనత కేంద్రలోని బీజేపీ ది. ఏపీలో అభివృద్ధికి కేంద్ర సహకారం ఉంది. ప్రాజెక్టు ల మీద సీత కన్ను రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. ఏపీలో రోడ్ల పరిస్థితి అద్వాన్నంగా ఉంది. ఇసుక లో వైసిపీ కి చెందిన ప్రజాప్రతినిధులు అవినీతికి పాల్పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలే అస్త్రాలుగా బీజేపీ పోరాటం చేస్తుంది. ఈసమావేశంలో మాజీ ముఖ్యమంత్రి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, బిజెపి రాజ్యసభ సభ్యుడు శ్రీ సిఎం రమేష్, మాజీ ఎంపీ టీజీ వెంకటేష్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు శ్రీ విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీ బిట్రశివన్నారాయణ తదితర బిజెపి రాయలసీమ నేతలు హాజరయ్యారు.



# 'నా భూమి నాదేశం'




**2023 వ సంవత్సరం జూలై 30 వ తేదీ న జరిగిన మన్ కీ బాత్ (మనసు లోమాట) కార్యక్రమం 103 వ భాగం లో ప్రధాన మంత్రి ప్రసంగం......**

## అమరవీరుల జ్ఞాపకార్థం

దేశం నలు దిశలా అమృత మహోత్సవప్రతిధ్వనులు వినిపిస్తున్న వేళ – ఆగస్ట్ 15 సమీపిస్తోన్న ప్రస్తుత సందర్భంలో దేశంలో మరో పెద్ద ఉద్యమం ప్రారంభమవుతోంది. అమరులైన వీరులను, వీరాంగనలను సన్మానించేందుకు 'మేరీ మాటీ – మేరా దేశ్' ఉద్యమం మొదలవు తోంది. దీని కింద మన అమరవీరుల జ్ఞాపకార్థం దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు జరుగుతాయి. వారి గుర్తుగా దేశంలోని లక్షలాది గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక శిలా శాసనాలు కూడా ఏర్పాటవుతాయి. ఈ ప్రచారం కింద దేశవ్యాప్తంగా 'అమృత కలశ యాత్ర' కూడా జరుగు తుంది. ఈ 'అమృత కలశ యాత్ర' దేశంలోని నలుమూలల్లోని గ్రామ గ్రామాన 7500 కలశాల్లో మట్టిని మోసుకుని దేశ రాజధాని ఢిల్లీకి చేరుకుంటుంది. ఈ యాత్ర దేశంలోని వివిధ ప్రాంతాల నుండి మొక్కల ను కూడా తీసుకువస్తుంది. 7500 కలశాల్లో వచ్చిన మట్టిని, మొక్కలను కలిపి జాతీయ యుద్ధ స్మారక ప్రాంత సమీపంలో 'అమృత వాటిక' నిర్మిస్తారు. ఈ అమృత వాటిక 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ 'కు కూడా గొప్ప ప్రతీక అవుతుంది. నేను గత ఏడాది ఎర్రకోట నుండి వచ్చే 25 సంవత్సరాల అమృతకాలంలో 'పంచ ప్రాణ' గురించి మాట్లాడాను. 'మేరీ మాటీ – మేరా దేశ్' ప్రచారంలో పాల్గొనడం ద్వారాఈ పంచ ప్రాణకర్తవ్యాలను నెరవేర్చడానికి మనం ప్రమాణం కూడా చేస్తాం. దేశంలోని పవిత్రమైన మట్టిని చేతిలోకి తీసుకుని ప్రమాణం చేస్తున్నప్పుడు మీరందరూ మీ సెల్ఫీని యువ డాట్ గవ్ డాట్ ఇన్ లో అప్‌లోడ్ చేయాలి. గతేడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'హర్‌ఘర్ తిరంగా అభియాన్' కోసం దేశం మొత్తం ఒక్కతాటిపైకి వచ్చినట్టే ఈసారి కూడా ప్రతి ఇంటిలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి ఆ సంప్రదాయాన్ని కొనసాగించాలి. ఈ ప్రయత్నాలతో మనం మన కర్తవ్యాలను గుర్తిస్తాం. దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన అసంఖ్యాక త్యాగాలను మనం గ్రహిస్తాం. స్వేచ్ఛ విలువను తెలుసుకుంటాం. కాబట్టి ప్రతి దేశవాసీ ఈ ప్రయత్నాలలో తప్పకుండా పాలుపంచుకోవాలి.

## జల సంరక్షణ

జూలై నెల అంటే వర్షాకాలం, వర్షాల నెల. దేశంలోని ఎన్నో నదులకు వరద నీరు పోటెత్తడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఈ విపత్తుల మధ్య, మనమందరం దేశవాసులం మరోసారి సామూహిక కృషి శక్తిని చూపించాం. వర్షాలొచ్చే ఈ సమయమే 'చెట్ల పెంపకం', 'నీటి సంర క్షణ'లకు కూడా ప్రధానమైంది. స్వాతంత్ర్య అమృత మహోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన 60 వేలకు పైగా అమృత సరోవరాలు కూడా వెలుగులు వెదజల్లుతున్నాయి. ప్రస్తుతం మరో 50 వేలకు పైగా అమృత్ సరోవరాలను ఏర్పాటు చేసే పనులు కొనసాగుతున్నాయి. మన దేశప్రజలు పూర్తి చైతన్యంతో, బాధ్యతతో 'జల సంరక్షణ' కోసం కొత్త ప్రయత్నాలు చేస్తున్నారు. మధ్యప్రదేశ్‌లోని పకరియా గ్రామంలోని గిరిజనుల ప్రకృతి, నీటి సంరక్షణ అందరికీ స్ఫూర్తినిస్తుంది. వీరు అక్కడి వందకు పైగా బావులను వర్షపు నీటితో నింపారు. ఇప్పుడు గ్రామస్తులందరూ నీటి రీఛార్జ్ కోసం ఆ ప్రాంతంలోని సుమారు 800 బావులను ఉపయోగం లోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కొద్ది రోజుల క్రితం ఒక్కరోజులో 30 కోట్ల మొక్కలు నాటిన రికార్డును ఉ త్తరప్రదేశ్ సృష్టించింది.

## సాంస్కృతిక జనజాగరణ

ప్రస్తుతం పవిత్ర శ్రావణ మాసం కొనసాగుతోంది. శ్రావణ మాసం సదాశివ మహాదేవుడిని ఆరాధించడంతో పాటుపచ్చదనం, ఆనందాలతో ముడిపడి ఉంటుంది. భక్తులు శ్రావణ మాసం శివుడిని ఆరాధించేందుకు కావడ్ యాత్రకు వెళ్తారు. 12 జ్యోతిర్లింగాలను దర్శించుకుంటున్నారు. బనారస్ ను సందర్శించే వారి సంఖ్య కూడా రికార్డు స్థాయిలో ఉందని తెలుసుకోవడం మీకు ఆనందంగా ఉంటుంది. ఇప్పుడు ఏటా 10 కోట్ల మంది పర్యాటకులు కాశీని సందర్శిస్తున్నారు. అయోధ్య, మధుర, ఉజ్జయిని వంటి పుణ్యక్షేత్రాలను సందర్శించే భక్తుల సంఖ్య కూడా వేగంగా పెరుగుతోంది. దీంతో లక్షలాది మంది పేదలు ఉపాధి పొందుతూ జీవితం గడుపుతున్నారు. ఇదంతా మన సాంస్కృతిక జనజాగరణ ఫలితం. అమర్‌నాథ్ యాత్ర చేయడానికి కాలిఫోర్నియా నుండి ఇక్కడికి వచ్చిన ఇద్దరు అమెరికన్ మిత్రుల గురించి నాకు తెలుసు. ఉజ్జయినిలో దేశవ్యాప్తంగా ఉన్న 18 మంది చిత్రకారులు పురాణాల ఆధారంగా ఆకర్షణీయమైన చిత్రాలు రూపొందిస్తున్నారు. ఈ చిత్రాలు బూందీ శైలి, నాథద్వార శైలి, పహాడీ శైలి, అపభ్రంశ శైలి వంటి అనేక విలక్షణమైన రీతుల్లో తయారు అవుతున్నాయి. వీటిని ఉజ్జయినిలోని త్రివేణి మ్యూజియంలో ప్రదర్శిస్తారు. అంటే కొంత కాలం తరువాతమీరు ఉజ్జయినికి వెళ్ళినప్పుడుమీరు మహాకాల్ మహాలోక్‌తో పాటు మరొక దివ్యమైన స్థలాన్ని చూడగలుగుతారు.

## అరుదైన వృక్ష, జంతుజాలం చిత్రీకరణ

తమిళనాడులోని వాడవల్లికి చెందిన సురేష్ రాఘవన్ పెయింటింగ్ అంటే చాలా ఇష్టం. ఆయన తన పెయింటింగుల ద్వారా మొక్కలు, జంతువులకు సంబంధించిన సమాచారాన్ని భద్రపరచాలని నిర్ణయించుకున్నారు. వివిధ వృక్షజాలం, జంతుజాలం, చిత్రాలను రూపొందించడం ద్వారా వాటికి సంబంధించిన సమాచారాన్ని ఆయన డాక్యుమెంటేషన్ చేస్తారు. అంతరించిపోయే దశలో ఉన్న డజన్ల కొద్దీ పక్షులు, జంతువులు, ఆర్కిడ్ పుష్పాల చిత్రాలను ఇప్పటి వరకు ఆయన గీశారు. కళ ద్వారా ప్రకృతికి సేవ చేసే ఈ ఉదాహరణ నిజంగా అద్భుతమైంది. అమెరికా మనకు వందకు పైగా అరుదైన, పురాతన కళాఖండాలను తిరిగి ఇచ్చింది. భారతదేశానికి తిరిగి వచ్చిన ఈ కళాఖండాలు 2500 నుండి 250 సంవత్సరాల నాటి కిందటివి. వీటిని టెర్రకోటను,రాతిని, లోహాలను, చెక్కలను ఉపయోగించి తయారు చేశారు. మన విలువైన ఈ వారసత్వ సంపదను తిరిగి అందించిన అమెరికా ప్రభుత్వానికి నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

## భోజపత్ర ఉత్పత్తులతో జీవనోపాధి

ఉత్తరాఖండ్‌లో 'భోజపత్రం' అక్కడి ప్రజలకు జీవనోపాధిగా మారింది. పురాతన కాలం నుండిమన గ్రంథాలు, పుస్తకాలను ఈ భోజపత్రాలపై భద్రపర్చారు. మహాభారతం కూడా ఈ భోజపత్రాలపై రాశారు. స్థానిక మహిళలు ఈ భోజ పత్రం నుండి చాలా అందమైన కళాఖండాలను, స్మృతి చిహ్నాలను తయారు చేస్తున్నారు. నేడుభోజపత్ర ఉత్పత్తులను ఇక్కడికి వచ్చే యాత్రికులు చాలా ఇష్టపడుతున్నారు. మంచి ధరలకు కొనుగోలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా అరుదైన భోజపత్ర జాతిని సంరక్షించేందుకు ప్రయత్నాలను ప్రారంభించింది. 4 వేల మందికి పైగా భారతీయ ముస్లిం మహిళలు మహరం (రక్త సంబంధీకులు) లేకుండా హజ్ యాత్ర పూర్తి చేయడం పెద్ద మార్పు. 'మన్ కీ బాత్' మాధ్యమం ద్వారా సౌదీ అరేబియా ప్రభుత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మెహ్రం లేకుండా 'హజ్'కు వెళ్లే మహిళల కోసం ప్రత్యేకంగా మహిళా సమన్వయకర్తలను నియమించారు.

## నషా ముక్త్ భారత్ అభియాన్'

మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా నేడు జమ్ము, కశ్మీర్, చండీగఢ్‌లలో ప్రత్యేక కార్యక్రమాల్లో యువత పాల్గొంటున్నారు. భవిష్యత్తు తరాలను కాపాడాలంటే డ్రగ్స్‌కు దూరంగా ఉంచాలి. ఈ ఆలోచనతో 'నషా ముక్త్ భారత్ అభియాన్' 2020 ఆగస్టు 15వ తేదీన ప్రారంభమైంది. ఈ ప్రచారంతో 11 కోట్ల మందికి పైగా అనుసంధానమయ్యారు. అక్రమ మద్యం తయారీలో మగ్గిపోయిన మధ్యప్రదేశ్ లోని శహడోల్‌కు చెందిన బిచార్‌పూర్ నేడు ఫుట్ బాల్ క్రీడాకారుల కేంద్రంగా మారింది. గాజీ జాతీయ క్రీడాకారుడు, కోచ్ రయీస్ అహ్మద్ ఇక్కడి యువకుల ప్రతిభను గుర్తించి శిక్షణ ఇచ్చారు. శహడోల్, దాని పరిసర ప్రాంతాల్లో 1200 కంటే ఎక్కువ ఫుట్‌బాల్ క్లబ్బులు ఏర్పడ్డాయి. జాతీయ స్థాయిలో ఆడుతున్న క్రీడాకారులు ఇక్కడి నుంచి పెద్ద సంఖ్యలో పుట్టుకొస్తున్నారు.

## 2 లక్షల కార్యక్రమాలు

అమృత మహోత్సవాల సందర్భంగా దేశంలో దాదాపు రెండు లక్షల కార్యక్రమాలను నిర్వహించారు. దివ్యాంగ రచయితల కోసం 'రైటర్స్ మీట్'లో . రికార్డు స్థాయిలో ప్రజలు ఇందులో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో 'జాతీయ సంస్కృత సదస్సు' జరిగింది. మన చరిత్రలో కోటల ప్రాముఖ్యత మనందరికీ తెలుసు. దీన్ని ప్రదర్శించే కార్యక్రమం 'కోటలు-కథలు'. కోటలకు సంబంధించిన కథలు కూడా ప్రజలకు నచ్చాయి.

మరికొద్ది రోజుల్లో ఆగస్టు 15వ తేదీన జరిగే గొప్ప స్వాతంత్ర్య పండుగలో మనం భాగమవుతున్నాం. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు కోల్పోయినవారిని నిత్యం స్మరించుకోవాలి. వారి కలలను సాకారం చేయడానికి మనం రాత్రింబగళ్లు కష్టపడాలి. దేశప్రజల ఈ కృషిని, సామూహిక ప్రయత్నాలను ముందుకు తీసుకువచ్చే మాధ్యమమే 'మన్ కీ బాత్'.

♣♣♣

# ప్రధాని నరేంద్ర మోదీ యుఎఈ పర్యటన




ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ , 2023 జూలై 15 న అబుదాబిలో సమావేశమయ్యారు. గత ఎనిమిదేళ్లలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ యుఎఇ లో పర్యటించడం ఇది ఐదోసారి అని ఇరు పక్షాలు పేర్కొన్నాయి. 2015లో 34 ఏళ్ల తర్వాత యుఎఇ లో పర్యటించిన తొలి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించారు. ఈ పర్యటన తరువాత 2016 లో షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ భారతదేశాన్ని సందర్శించారు, తరువాత 2017 లో షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతేకాకుండా, 2017 లో షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ భారత పర్యటన సందర్భంగా భారత్– యుఎఇ సంబంధాలు అధికారికంగా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యానికి పెరిగాయి. ప్రధాని మోదీ చివరిసారిగా 2022 జూన్ లో యుఎఇ లో పర్యటించి షేక్ మహ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

యు ఎ ఇ – భారత్ సంబంధాలు అన్ని రంగాల్లో అద్భుతమైన పురోగతి సాధించాయని ప్రస్తుత సమావేశం సందర్భంగా ఇద్దరు నేతలు సంతృప్తి వ్యక్తం చేశారు. భారతదేశం–యుఎఇ వాణిజ్యం 2022 లో 85 బిలియన్ డాలర్లకు పెరిగింది, 2022–23 సంవత్సరానికి యుఎఇ భారతదేశ మూడవ అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఇంకా భారతదేశ రెండవ అతిపెద్ద ఎగుమతి గమ్యస్థానంగా మారింది. అటు యుఎఇ కి భారత్ రెండో అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. 2022 ఫిబ్రవరిలో యుఎఇ తో సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (సి ఇ పి ఎ ) కుదుర్చుకున్న తొలి దేశంగా భారత్ నిలిచింది. 2022 మే ఒకటిన సిఇపిఎ అమలు లోకి వచ్చినప్పటి నుండి ద్వైపాక్షిక వాణిజ్యం సుమారు 15% పెరిగింది.

2023లో జీ20 కి భారత్ అధ్యక్షత, సి ఒ పి 28 కి యుఎఇ అధ్యక్షత వహించడంతో రెండు దేశాలు అంతర్జాతీయంగా పోషించిన కీలక పాత్ర లను ఇరువురు నేతలు ప్రస్తావించారు. 2023 జనవరిలో వాయిస్ ఆఫ్ గ్లోబల్ సౌత్ సమ్మిట్ కు భారత్ ఆతిథ్యమివ్వడాన్ని యుఎఇ అభినందించింది. సి ఒ పి 28 లో గ్లోబల్ సౌత్ ప్రయోజనాలను ప్రోత్సహించడంలోనూ, సి ఒ పి 28 ను "కాప్ ఆఫ్ యాక్షన్"గా మార్చడంలోనూ యుఎఇ కీలక పాత్ర పోషించిందని భారత్ ప్రశంసించింది. ఐ2యూ2, యుఎఇ –ఫ్రాన్స్–భారత్ త్రైపాక్షిక సహకార కార్యక్రమం వంటి బహుళపక్ష వేదికలలో మరింత సహకారం అవసరమని ఇరు పక్షాలు ఆకాంక్షించాయి. భాగస్వామ్యాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లడానికి ఇరు దేశాలకు ఇలాంటి వేదికలు ఎక్కువ అవకాశాలను కల్పిస్తున్నాయని వారు పేర్కొన్నారు.

అబుదాబిలో, యుఎఇ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ , గౌరవ భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ సమక్షంలో ఈ క్రింది ఒప్పందాలు జరిగాయి. వాటిని వీక్షించారు:

1. సీమాంతర లావాదేవీల కోసం స్థానిక కరెన్సీల (ఐఎన్ఆర్– ఎ ఇ డి) వాడకాన్ని ప్రోత్సహించడానికి ఒక ఫ్రేమ్ వర్క్ ఏర్పాటుకు సంబంధిత కేంద్ర బ్యాంకుల గవర్నర్లు అవగాహన ఒప్పందంపై



సంతకం చేశారు. పేమెంట్, మెసేజింగ్ వ్యవస్థలను అనుసంధానం చేయడంపై సంబంధిత సెంట్రల్ బ్యాంకుల గవర్నర్లు అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. అబుదాబిలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ – ఢిల్లీని ఏర్పాటు చేయడానికి ప్రణాళిక కోసం అవగాహన ఒప్పందంపై సంతకం చేశారు.

ఇరు దేశాల మధ్య పెట్టుబడుల సంబంధాలను మరింత బలోపేతం చేయాలనే సంకల్పాన్ని నేతలు పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక ఉన్నత స్థాయి జాయింట్ టాస్క్ ఫోర్స్ ఆఫ్ ఇన్వెస్ట్ మెంట్స్ కృషిని వారు అభినందించారు. 2021-2022లో ఏడో స్థానంలో ఉన్న యు ఎ ఇ 2022-2023లో భారత్ లో నాలుగో అతిపెద్ద పెట్టుబడి దారుగా అవతరించినట్టు గుర్తించారు. రాబోయే కొద్ది నెలల్లో గుజరాత్ లోని ఫైనాన్షియల్ ఫ్రీ జోన్ అయిన గుజరాత్ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ టెక్ సిటీ (గిఫ్ట్ సిటీ)లో ఉనికిని ఏర్పాటు చేయడానికి అబుదాబి ఇన్వెస్ట్ మెంట్ అథారిటీ (ఎడిఐఎ) ప్రణాళికను వారు అభినందించారు. దీంతో భారత్ లో యు ఎ ఇ పెట్టుబడులకు మరింత వెసులుబాటు కలుగుతుంది.

ఐఐటీ ఢిల్లీ – అబుదాబి ఏర్పాటుకు సంబంధించి భారత విద్యా మంత్రిత్వ శాఖ, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ ఢిల్లీ), అబుదాబి డిపార్ట్మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ నాలెడ్జ్ (ఎ డి ఎ కె ) మధ్య కుదిరిన త్రైపాక్షిక అవగాహన ఒప్పందం ప్రాముఖ్యతపై కూడా నేతలు చర్చించారు. గత ఏడాది ఫిబ్రవరిలో ఇరువురు నేతల మధ్య జరిగిన వర్చువల్ సమ్మిట్ సందర్భంగా యు ఎ ఇ లో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీని ఏర్పాటు చేసేందుకు అంగీకరించారు.

ఈ విజన్ ను సాకారం చేయడానికి గత రెండేళ్లుగా ఇరు పక్షాలు అవిశ్రాంతంగా శ్రమించాయి. ఎనర్జీ ట్రాన్సిషన్ అండ్ సస్టెయిన బిలిటీలో మాస్టర్స్ ప్రోగ్రామ్ ను అందించడం ద్వారా ఐఐటీ ఢిల్లీ – అబుదాబి జనవరి 2024 నాటికి పనిచేస్తుందని ఇద్దరు నాయకులు తమ నిర్ధారణను , ఆమోదాన్ని వ్యక్తం చేశారు.

సస్టెయినబుల్ ఎనర్జీ, క్లైమేట్ స్టడీస్, కంప్యూటింగ్, డేటా సైన్సెస్ రంగాల్లో పరిశోధనా కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు 2024 సెప్టెంబర్ నుంచి ఇతర బ్యాచిలర్, మాస్టర్స్, పీహెచ్ డీ స్థాయి ప్రోగ్రామ్ లను అందించాలని భావిస్తున్నారు.

చమురు, గ్యాస్, పునరుత్పాదక ఇంధన రంగాల్లో ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని మరింత పెంపొందించుకోవాలని నేతలు తీర్మానించారు. గ్రీన్ హైడ్రోజన్, సోలార్ ఎనర్జీ, గ్రిడ్ కనెక్టివిటీలో ఇరు దేశాలు తమ సహకారాన్ని ముందుకు తీసుకెళ్తాయి.

భారతదేశ వ్యూహాత్మక పెట్రోలియం రిజర్వ్ కార్యక్రమంతో సహా ఇంధన స్పెక్ట్రమ్ అంతటా పెట్టుబడులను పెంచడానికి ఇరు పక్షాలు అంగీకరించాయి.

వాతావరణ మార్పుల సమస్యలపై, ముఖ్యంగా జి 20 కి భారతదేశం, సిఓపి 28 కు యుఎఇ అధ్యక్షత వహిస్తున్న సమయంలో సంయుక్త కృషి ఆవశ్యకత ను ఇద్దరు నాయకులు అంగీకరించారు. కాప్ 28ను అందరికీ విజయవంతం గా చేయడానికి కలిసి పనిచేయాలని వారు తీర్మానించారు.

ఆహార భద్రత ప్రాముఖ్యతను గుర్తించిన నాయకులు, ఆహార సరఫరా గొలుసుల విశ్వసనీయత , స్థితిస్థాపకతను ప్రోత్సహించడానికి ,



మార్పిడి, అనుభవాల భాగస్వామ్యం, శిక్షణ, సామర్థ్యాన్ని పెంపొందించేందుకు అంగీకరించారు. సీమాంతర ఉగ్రవాదం సహా తీవ్రవాదం, ఉగ్రవాదంపై ప్రాంతీయ, అంతర్జాతీయ స్థాయిలో అన్ని రూపాల్లో పోరాడేందుకు తమ ఉమ్మడి నిబద్ధతను నేతలు పునరు ద్ఘాటించారు. ఉగ్రవాదం, టెర్రరిస్టు ఫైనాన్సింగ్, తీవ్రవాదంపై పోరులో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవా లని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ప్రజల మధ్య శాంతి, సంయమనం, సహజీవనం, సహనం వంటి విలువలను పెంపొందిం చాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పిన వారు అన్ని రకాల తీవ్రవాదం, విద్వేషపూరిత ప్రసంగాలు, వివక్ష, ప్రేరేపణలను విడనా డాల్సిన అవసరాన్ని స్పష్టంచేశారు.

ఇరువురు నాయకులు బహుళపక్షవాదం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. న్యాయమైన, నియమాల ఆధారిత ప్రపంచ వ్యవస్థను ప్రోత్సహించ డానికి సమిష్టి చర్యకు పిలుపునిచ్చారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి వ్యవహారాల్లో కలసి పని చేయడంపై ముఖ్యంగా 2022లో యు ఎన్ భద్రతా మండలిలో నాన్ పర్మినెంట్ మెంబర్లుగా రెండు దేశాలు పనిచేసినప్పుడు రెండు దేశాలు ప్రదర్శించిన సమన్వయంపై ఇరువురు నేతలు సంతృప్తి వ్యక్తం చేశారు. భద్రతా మండలిలో ఎన్నికైన సభ్యదేశంగా తన పదవీకాలంలో యు ఎ ఇ సాధించిన విజయాలను ప్రధాని మోదీ ప్రశంసించారు. సంస్కరణలు జరిగిన యు ఎన్ ఎస్ సి లో శాశ్వత సభ్యత్వం కోసం భారతదేశం చేస్తున్న ప్రయత్నానికి యుఎఇ తన మద్దతును పునరుద్ఘాటించింది.

భారతదేశంలో ఆహార కారిడార్ ప్రాజెక్టులతో సహా ఆహార, వ్యవసాయ వాణిజ్యాన్ని విస్తరించడానికి తమ సంకల్పాన్ని పునరుద్ఘాటించారు. ఈ ప్రాంతంలో ప్రాజెక్టులను త్వరితగతిన సాకారం చేయడానికి వివిధ భారతీయ భాగస్వాములతో యుఎఇ పక్షం తన సంప్రదింపులను వేగంగా పూర్తి చేస్తుంది.

వ్యాక్సిన్లు, ఔషధాల ప్రపంచ ఆరోగ్య సరఫరా గొలుసుల్లో విశ్వసనీయ ప్రత్యామ్నాయంగా మారడానికి ఇరు దేశాల సామర్థ్యాన్ని వివరించారు. యు ఎ ఇ, భారత్ లలో పెరుగుతున్న ఆరోగ్య మౌలిక సదుపాయాల్లో సహకారానికి గల అవకాశాలపై కూడా చర్చించారు.

చారిత్రాత్మక భారత్– యు ఎ ఇ సంబంధాలకు శతాబ్దాల నాటి ప్రజల మధ్య సంబంధాలు బలమైన, అతి ముఖ్యమైన స్తంభాల్లో ఒకటని నేతలు పేర్కొన్నారు. యుఎఇ సమాజం , ఆర్థిక వ్యవస్థలో పెద్ద సంఖ్యలో ఉన్న భారతీయ ప్రవాసులు గణనీయమైన పాత్రను పోషిస్తున్నారని , ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తున్నారని యుఎఇ ప్రశంసించింది. భారతదేశం, యుఎఇ , వాటి భాగస్వామ్య పొరుగు దేశాలలో అభివృద్ధిని ప్రోత్సహించడానికి ఈ ప్రాంతంలో సముద్ర భద్రత , కనెక్టివిటీని , ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేయడానికి నాయకులు అంగీకరించారు. రక్షణ



# 1.25 లక్షల కిసాన్ సమృద్ధి కేంద్రాలు జాతికి అంకితం

## ●17 వేల కోట్ల పిఎం కిసాన్ 14 వ వాయిదా చెల్లింపు



ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 1.25 లక్షల పీఎం కిసాన్ సమృద్ధి కేంద్రాలను జాతికి అంకితం చేశారు. దేశంలోని రిటైల్ ఎరువుల దుకాణాలను దశలవారీగా పీఎం కిసాన్ సమృద్ధి కేంద్రాలుగా మారుస్తోంది. పీఎం కిసాన్ సమృద్ధి కేంద్రాలు రైతుల అనేక రకాల అవసరాలు తీరుస్తాయి. వ్యవసాయానికి అవసరమైన ముడిపదార్థాలు (ఎరువులు, విత్తనాలు, పనిముట్లు), భూసార పరీక్షలు,, విత్తనాలు, ఎరువుల కోసం పరీక్షా సౌకర్యాలు అందిస్తాయి. వివిధ అంశాలపై రైతులకు అవగాహన కల్పించడం, వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సమాచారాన్ని అందించడం, బ్లాక్/జిల్లా స్థాయి అవుట్‌లెట్‌లలో రిటైలర్ల సామర్థ్యాన్నిపెంపొందించడానికి పీఎం కిసాన్ సమృద్ధి కేంద్రాల ద్వారా చర్యలు అమలు జరుగుతాయి.

### 8.5 కోట్ల మంది రైతులకు లబ్ధి

పీఎం-కిసాన్ 14 వ విడత వాయిదాను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జూలై 27న రాజస్థాన్‌లోని సికార్‌లో విడుదల చేశారు. 8.5 కోట్ల మంది రైతులకు మొత్తం రూ.17,000 కోట్ల లబ్ధిచేకూరుతుంది. లబ్ధిదారులకు నేరుగా ప్రయోజనం అందించడానికి అమలు జరుగుతున్న డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ పథకాలలో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి అనేది ప్రపంచంలో అతిపెద్ద పథకాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాల్లో పీఎం-కిసాన్ ప్రధానమైన పథకం. వ్యవసాయ రంగం సంపూర్ణ, సమగ్ర అభివృద్ధి సాధించాలి అన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. కేంద్ర ప్రాయోజిత పథకంగా 24 ఫిబ్రవరి 2019 న పథకం ప్రారంభమైంది. అధిక ఆదాయ స్థితి నిర్దిష్ట మినహాయింపు ప్రమాణాలకు లోబడి భూమిని కలిగి ఉన్న రైతులందరి ఆర్థిక అవసరాలు తీర్చేందుకు పథకం అమలు జరుగుతోంది. పథకం కింద మూడు సమాన వాయిదాలలో సంవత్సరానికి రూ. 6000/- ఆర్థిక ప్రయోజనం అందిస్తారు. ప్రతి నాలుగు నెలలకు ప్రత్యక్ష ప్రయోజన బదిలీ విధానం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న రైతు బ్యాంకు ఖాతాలకు నగదు బదిలీ అవుతుంది. ఇంతవరకు పథకం కింద దేశవ్యాప్తంగా 11 కోట్ల మందికి పైగా రైతులు రూ.2.42 లక్షల కోట్లకు పైగా ప్రయోజనం పొందారు. దీనిలో 1.86 లక్షల కోట్ల రూ-పాయలు కోవిడ్ మహమ్మారి కారణంగా విధించిన లాక్ డౌన్ తర్వాత రైతుల ఖాతాల్లో జమ అయ్యింది. పథకం ప్రారంభమైనప్పటి నుంచి లబ్ధిదారులకు మొత్తం రూ. 2.59 లక్షల కోట్లకు పైగా బదిలీ జరిగింది. దీనివల్ల రైతులు అనేక విధాలుగా ప్రయోజనం పొందుతారు.

### సల్ఫర్ కోటెడ్ యూరియా ప్రారంభం:

యూరియా గోల్డ్ అని పిలువబడే సల్ఫర్ కోటెడ్ యూరియాను ఉపయోగించడం వల్ల మట్టిలో సల్ఫర్ లోపాలు పరిష్కారం అవుతాయి. . ఈ వినూత్న ఎరువులు వేప పూత తో కూడిన యూరియా కంటే మరింత పొదుపుగా, సమర్థవంతంగా పనిచేస్తాయి. మెరుగైన నత్రజని వినియోగ సామర్థ్యం, తగ్గిన వినియోగం , పంట నాణ్యత ఎక్కువగా ఉంటుంది.




**ఓఎన్డిసి లో 1,600 ఎఫ్‌పిఓల ప్రారంభం :** రాబోయే 5 సంవత్సరాల్లో 10,000 కొత్త ఎఫ్‌పిఓ లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం 6,865 కోట్ల రూపాయల బడ్జెట్‌తో 2020 ఫిబ్రవరిలో ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇంతవరకు 6,319 ఎఫ్‌పిఓలు రిజిస్టర్ అయ్యాయి. చేయబడ్డాయి (రూ. 188.3 కోట్ల మూలధనం 11.96 లక్షల మంది రైతులు). ఓఎన్డిసి (ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్)లో 1,600 రైతు ఉత్పత్తి సంస్థలు (ఎఫ్‌పిఓలు) సభ్యత్వం కలిగి ఉంటాయి. డిజిటల్ మార్కెటింగ్, ఆన్‌లైన్ చెల్లింపు, బి 2బి, బి2సి లావాదేవీల నిర్వహణకు ఎఫ్‌పిఓలకు అవకాశం కలుగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగు పరిచి విలువ ఆధారిత స్థానిక విలువ జోడింపును ప్రోత్సహిస్తుంది.

**మెడికల్ కాలేజీల ప్రారంభం, శంకుస్థాపన:** రాజస్థాన్ లోని ధోల్‌పూర్, చిత్తోర్‌గఢ్, సిరోహి, శ్రీ గంగానగర్ , సికార్‌లలో కొత్తగా నెలకొల్పిన 5 మెడికల్ కాలేజీలను ప్రధాని ప్రారంభించారు. దీంతో పాటు రాష్ట్రంలో మరో 7 మెడికల్ కాలేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆరు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు, ఒక కేంద్రీయ విద్యాలయాల ప్రారంభోత్సవం: రాజస్థాన్ లోని 6 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు , రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ జిల్లాలోని తిన్వారీలో ఒక కేంద్రీయ విద్యాలయాన్ని ప్రధానమంత్రి ప్రారంభించారు.

♣♣♣






# రైతుల ఆదాయం రెట్టింపు చేస్తున్న

# రైతు ఉత్పత్తిదార్ల సంస్థలు




బేరమాడే శక్తిని రైతుల్లో పెంపొందించడానికి, ఆర్థిక స్థితి పెంచడానికి, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడానికి, రైతుల ఆదాయాన్ని పెంచడానికి రైతు ఉత్పత్తిదార్ల సంస్థలు ఉపయోగపడుతున్నాయి. భారత ప్రభుత్వం రూ. 6,865 కోట్ల బడ్జెట్‌తో దేశంలో 10,000 రైతు ఉత్పత్తిదార్ల సంస్థల (ఎఫ్‌పీవోలు) ఏర్పాటు చేసింది. రైతుల్లో బేరమాడే శక్తిని పెంపొందించడానికి, ఆర్థిక స్థితి పెంచడానికి, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడానికి, రైతుల ఆదాయాన్ని పెంచడానికి ఇది వీలు కల్పిస్తుంది. తద్వారా, స్థిరమైన ఆదాయాల దిశగా రైతులను నడిపించడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. దీంతో పాటు, ఎఫ్‌పీవోలో ఒక్కో రైతు సభ్యుడికి రూ. 2,000 వరకు మ్యాచింగ్ ఈక్విటీ గ్రాంట్‌ను, మొత్తం రూ. 15 లక్షల పరిమితి దాటకుండా ప్రతి ఎఫ్‌పీఓకు అందించడం జరిగింది. ఎఫ్‌పీవోలకు రుణాలు అందేలా, అర్హత కలిగిన రుణ సంస్థ నుంచి ఒక్కో ఎఫ్‌పీవోకు రూ. 2 కోట్ల వరకు ప్రాజెక్టు రుణ భరోసా సౌకర్యం కూడా అందించడం జరిగింది. దీంతోపాటు, ప్రతి ఎఫ్‌పీవోకు ఐదు సంవత్సరాల వరకు మద్దతునిచ్చేలా సిబిబిఒలకు రూ. 25 లక్షలు ఇవ్వడం జరిగింది.

రైతులను సమీకరించే ప్రయత్నాలను ఏకీకృతం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం, దాని యంత్రాంగం ప్రాముఖ్యతను, వ్యూహాత్మక పాత్ర చాలా కీలకం. దీనిని దృష్టిలో ఉంచుకుని, వివిధ ఉత్పత్తి , ఉత్పత్తి తర్వాతి సేవలను అందిస్తూ, ఎఫ్‌పీవోల అభివృద్ధి పనితీరును ఎప్పటి కప్పుడు సమీక్షిస్తూ, 10,000 రైతు ఉత్పత్తిదార్ల సంస్థల పథకం కోసం నిబంధనలను కేంద్ర ప్రభుత్వం రూపొందించింది. దీనిలో భాగంగా ఎస్ఎల్‌సీసీ పేరిట రాష్ట్ర స్థాయి సంప్రదింపుల కమిటీని ఏర్పాటు చేసింది. అదనపు ముఖ్య కార్యదర్శి/కార్యదర్శి, వ్యవసాయ/వ్యవసాయ మార్కెటింగ్ ఇన్‌చార్జ్ ఈ కమిటీకి చైర్‌పర్సన్‌గా ఉంటారు.

పైన చెప్పిన వాటితో పాటు, 10,000 ఎఫ్‌పీవోల పథకం కింద, జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్/సీఈవో/ జిల్లా పరిషత్ అధ్యక్షతన జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ (డీ-ఎంసీ) ఏర్పాటు చేయడం జరిగింది. సంబంధిత విభాగాల ప్రతినిధులు, నిపుణులు అందులో ఉంటారు. ఈ కమిటీ, ఒక బ్లాక్‌లోని ఉత్పత్తి క్లస్టర్లకు ఆమోదం అందిస్తుంది. జిల్లా స్థాయిలో పథకం సమన్వయం, పర్యవేక్షణ, అమలుకు బాధ్యత వహిస్తుంది. భారత ప్రభుత్వ పథకాలలో కూడా కేటాయింపులు చేయబడ్డాయి.

ఇది బ్లాక్‌లోని సంభావ్య ఉత్పత్తి క్లస్టర్‌లకు ఆమోదం అందిస్తుంది మరియు మొత్తం జిల్లా స్థాయిలో సమన్వయం మరియు అమలు పర్యవేక్షణకు బాధ్యత వహిస్తుంది. ఎఫ్‌పీవోలు భారత ప్రభుత్వ పథకాల ద్వారా కూడా ప్రయోజనం పొందేలా నిబంధనలు రూపొందించడం జరిగింది.



కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్

ఈ ఏడాది జూన్ 30 నాటికి, వివిధ అమలు సంస్థలకు (ఏఐలు) 10,000 ఎఫ్‌పీవోలను కేటాయించడం జరిగింది. వాటిలో 6,319 ఎఫ్‌పీవోలు దేశవ్యాప్తంగా నమోదు చేసుకున్నాయి.

ఎఫ్‌పీవోలు వ్యాపార లావాదేవీలు ప్రారంభించాయి, అవి చేపట్టే పని వివరాలు ఇవి:

నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు వంటివి సరఫరా మార్కెటింగ్/అమ్మకం కోసం రైతు సభ్యుల వ్యవసాయ ఉత్పత్తులను ఒకచోటికి చేర్చడం

సభ్యుల కోసం అవసరాలకు అనుగుణంగా యంత్రాలు, సామగ్రిని అందుబాటులో ఉంచడం

వ్యవసాయ ఉత్పత్తులను శుద్ధి చేయడం, పరీక్షించడం, క్రమబద్ధీకరించడం, గ్రేడింగ్, చేయడం, ప్రాసెసింగ్ చేయడం వంటి విలువ జోడింపులు చేపట్టడం.

## సహజ వ్యవసాయానికి కేంద్రం ప్రోత్సాహం

భారత ప్రభుత్వం 2019-20 నుండి సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోంది. పరంపరాగత్ కృషి వికాస్ యోజన (పీకేవీవై) యొక్క ఉప పథకం భారతీయ ప్రకృతి కృషి పద్ధతి (బీపీకేపీ) కింద సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోంది. సహజ వ్యవసాయం అనేది పశువుల ను, స్థానిక వనరులను ఉపయోగించి సమగ్ర వ్యవసాయం, పశు సంవర్ధక విధానం ఆధారంగా రసాయన రహితంగా సాగు చేయడం. ఇది ఎక్కువగా బయోమాస్ మల్చింగ్, స్థానిక పశువుల నుండి పొలంలో ఆవు పేడ-మూత్ర సూత్రీకరణలతో ఆన్-ఫార్మ్ బయోమాస్ రీసైక్లింగ్‌పై ఆధారపడి ఉంటుంది. దాదాపు 8 రాష్ట్రాల పరిధిలోని ప్రాంతం అనగా. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, కేరళ, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, ఒడిశా, మధ్యప్రదేశ్, తమిళనాడులలోని 4.09 లక్షల హెక్టార్లు బీపీకేపీ పథకం కింద ఉన్నాయి. ప్రభుత్వం ఇప్పుడు బీజామృత్, జీవామృత్, నీమాస్త్రా మొదలైన పశువుల ఆధారిత సహజ వ్యవసాయ ఇన్‌పుట్‌ల వ్యవసాయ ఉత్పత్తిపై తగిన దృష్టితో మిషన్ మోడ్‌లో సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని భావిస్తోంది. 2023-24 బడ్జెట్ ప్రసంగంలో "రాబోయే 3 సంవత్సరాలలో, 1 కోటి మంది రైతులు సహజ వ్యవసాయాన్ని అవలంబించేలా సౌకర్యాన్ని కల్పిస్తామని కేంద్రం ప్రకటించింది. ఇందుకోసం 10,000 బయో-ఇన్‌పుట్ రిసోర్స్ సెంటర్‌లను (బీఆర్సీలను) ఏర్పాటు చేస్తారు. స్థానిక పశువుల ఆధారిత సహజ వ్యవసాయ ఇన్‌పుట్‌ల నిరంతర సరఫరా కోసంఈ బిఆర్‌సీలను ఏర్పాటు చేస్తారు.

## శాటిలైట్ ద్వారా పంటల మ్యాపింగ్

పంటల ఉత్పత్తి అంచనా, కరువు అంచనాలకు సంబంధించిన ప్రభుత్వం వివిధ ప్రాజెక్టులను అమలు చేస్తోంది. ఇందులో ఉపగ్రహ చిత్రాల వాడకం వంటి కార్యక్రమాలు కూడా ఉన్నాయి. ఇందుకోసం అంతరిక్షం, వ్యవసాయ వాతావరణ శాస్త్రం మరియు భూమి ఆధారితం వ్యవసాయ పంటల అంచనాల పరిశీలన (ఫసల్) ప్రాజెక్ట్‌ని ఉ పయోగిస్తోంది. పంట ఉత్పత్తి, క్షేత్ర పంటల అంచనా, వ్యవసాయ కరువు అంచనా కోసం జాతీయ వ్యవసాయ కరువు అంచనా మరియు పర్యవేక్షణ వ్యవస్థను (ఎన్ఏడీఏఎంఎస్) వినియోగిస్తోంది. ఫసల్ మరియు ఎన్ఏడీఏఎంఎస్లను మహాలనోబిస్ నేషనల్ క్రాప్ ఫోర్‌కాస్ట్ సెంటర్ (ఎం.ఎన్.సి.ఎఫ్.సి) వ్యవసాయం - రైతుల సంక్షేమ శాఖ అటాచ్డ్ ఆఫీస్ ద్వారా అమలు చేస్తారు. ప్రస్తుతం, వరి, గోధుమలు, రబీ పప్పులు, రాప్‌సీడ్ - ఆవాలు, రబీ, జొన్న, పత్తి, జనపనార, తురుము మరియు చెరకు అనే తొమ్మిది పంటలు ఫసల్ ప్రాజెక్ట్‌లో ఉన్నాయి. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (పి.ఎం.ఎఫ్.బి.వై) కి సాంకేతిక మద్దతుతో సహా పంట కోత ప్రయోగాల కోసం స్మార్ట్ శాంప్లింగ్ (సీసీఈలు), దిగుబడి - ప్రాంత వివాద పరిష్కారం వంటి పీఎంఎఫ్బీఐ కింద వివిధ కార్యాచరణ అనువర్తనాల కోసం కూడా ఉపగ్రహ చిత్రాలు ఉపయోగించబడుతున్నాయి. ఎం.ఎన్.సి.ఎఫ్.సి. వివిధ భౌగోళిక-ప్రాదేశిక పరిష్కారాలు, సేవలను అభివృద్ధి చేయడం పెంచడంపై ఇస్రో, పరిశ్రమతో కలిసి పని చేస్తోంది. ఇటీవల, ఎం.ఎన్.సి.ఎఫ్.సి. మరియు పిక్సెల్ స్పేస్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ మధ్య ఒక అవగాహన ఒప్పందం సంతకం చేయబడింది. పైలట్ ప్రాతిపదికన ఎంచుకున్న ప్రాంతాలపై పంట గుర్తింపు మరియు మ్యాపింగ్, పంట ఆరోగ్య పర్యవేక్షణ మరియు నేల సేంద్రీయ కార్బన్ అంచనా కోసం, పిక్సెల్ యొక్క హైపర్‌స్పెక్ట్రల్ ఉపగ్రహాల చిత్రాలను ఉపయోగించి వ్యవసాయ విశ్లేషణ నమూనాలను అభివృద్ధి చేయడానికి ఈ ఒప్పందం దోహదం చేస్తుంది. ఇది పంట అంచనా సర్వేలు, విపత్తు నిర్వహణ మరియు ఉపశమనం, పంట బీమా మరియు వ్యవసాయ స్థాయి సలహాలలో ఖచ్చితత్వాన్ని మెరుగుపరుస్తుంది. ♣♣♣

# గ్రామాల్లో ఇక వ్యవసాయ అంకుర సంస్థలు




ధృవీకరణ, గుర్తింపు కోసం దేశంలోని వివిధ సంస్థలతో అంకుర సంస్థలను అనుసంధానిస్తూ ప్రోత్సహిస్తున్నాయి. వ్యవసాయ –అంకుర సంస్థల సమావేశాలు, ప్రదర్శనలు, వెబినార్లు, కార్యశాలలు సహా వివిధ జాతీయ స్థాయి కార్యక్రమాలను భారత ప్రభుత్వం నిర్వహిస్తోంది. తద్వారా, వ్యవసాయ–అంకుర సంస్థలకు ప్రోత్సాహం కోసం వివిధ వర్గాలతో వాటిని అనుసంధానించే వేదికగా నిలుస్తోంది.

ఈ కార్యక్రమం కింద, ఆలోచన దశలో రూ. 5 లక్షల వరకు, సంస్థ ఎదిగే దశలో రూ. 25 లక్షల వరకు ఆర్థిక సాయం అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం కింద ఇప్పటి వరకు 1176 వ్యవసాయ–అంకుర సంస్థలకు రూ. 75.25 కోట్ల ఆర్థిక సాయం అందింది. వ్యవసాయ–అంకుర సంస్థలు స్థాపించేలా యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి 2023–24 నుంచి ఐదేళ్ల వరకు రూ. 500 కోట్లతో 'యాక్సిలరేటర్ ఫండ్' ఏర్పాటు ప్రతిపాదనను భారత ప్రభుత్వం ఆమోదించింది. దేశంలోని వ్యవసాయ వ్యవస్థను ఆధునీకరించే సాంకేతికతలను తీసుకువచ్చే అంకుర సంస్థలను పెంచేందుకు ఈ నిధి ఉపయోగ పడుతుంది.

యాక్సిలరేటర్ ఫండ్ కార్యక్రమం కింద 2023–24లో వివిధ కార్యకలాపాలు చేపడతారు. సంస్థాగత యంత్రాంగం, కార్యాచరణ మార్గదర్శకాల రూపకల్పన, వ్యవసాయం – అనుబంధ రంగాల్లో సమస్యల గుర్తింపు, అధిక ప్రభావం– వినూత్న పరిష్కారాలు కలిగిన వ్యవసాయ–అంకుర సంస్థల ఎంపిక, ఎంచుకున్న వ్యవసాయ–అంకుర సంస్థలను ప్రోత్సహించడం – సామర్థ్యం పెంపు కోసం సాంకేతిక, ఆర్థిక సాయం అందించడం వంటివి ఆ కార్యకలాపాల్లో కొన్ని.

♣♣♣

కేంద్ర వ్యవసాయం, రైతుల సంక్షేమ విభాగం, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్‌కేవీవై) కింద, 'ఆవిష్కరణలు – వ్యవసాయ–అంకుర సంస్థల అభివృద్ధి' కార్యక్రమాన్ని 2018–19 నుంచి అమలు చేస్తోంది. ఆర్థిక సాయం అందించడం ద్వారా నూతన ఆవిష్కరణలు, వ్యవసాయ వ్యవస్థాపకతను ప్రోత్సహించడం, దేశంలో ఇంక్యుబేషన్ వ్యవస్థను పెంపొందించడం దీని లక్ష్యం. అంకుర సంస్థలకు ప్రోత్సాహం సహా ఈ కార్యక్రమం అమలు కోసం దేశవ్యాప్తంగా 5 నాలెడ్జ్ పార్టనర్లు (కేపీలు), 24 ఆర్‌కేవీవై వ్యవసాయ–వ్యాపార ఇంక్యుబేటర్లను (ఆర్–ఏబీఐలు) ఈ విభాగం ఏర్పాటు చేసింది.

ఈ కార్యక్రమం కింద దేశవ్యాప్తంగా ఏర్పాటైన నాలెడ్జ్ పార్ట్‌నర్లు, ఆర్‌కేవీవై వ్యవసాయ–వ్యాపార ఇంక్యుబేటర్ల వద్ద అంకుర సంస్థలు శిక్షణ పొందాయి, ఎదిగాయి. ఉత్పత్తులు, సేవలు, వ్యాపార వేదికలు మొదలైనవాటిని మార్కెట్‌లోకి తీసుకెళ్లడానికి, వ్యాపార దక్షత సాధించడానికి, ఉత్పత్తులు, కార్యకలాపాలను పెంచుకోవడానికి ఈ అంకుర సంస్థలకు సాంకేతికత, ఆర్థిక సాయం అందించడం జరుగుతుంది.

కేపీలు, ఆర్–ఏబీఐలు ఈ అంకుర సంస్థల ఉత్పత్తులు – సాంకేతిక

# దేశంలో 479 విమాన మార్గాలు






పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జనరల్ (డాక్టర్) వి.కె. సింగ్ (రిటైర్డ్)

పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జనరల్ (డాక్టర్) వి.కె. సింగ్ (రిటైర్డ్) ఉడే దేశ్కా ఆమ్ నాగరిక్(ఆర్సీఎస్–ఉడాన్) కింద నాలుగు రౌండ్ల బిడ్డింగ్ ఆధారంగా, 2 వాటర్ ఏరోడ్రోమ్‌లు, 9 హెలిపోర్ట్‌లతో సహా 74 విమానాశ్రయాలను కలుపుతూ 479 మార్గాలు పనిచేస్తున్నాయి. మొత్తం 123 లక్షల మంది ప్రయాణికులు ప్రయోజనం పొందారు. దేశంలో డిఫెన్స్, ఎయిర్‌స్ట్రిప్, హెలీపోర్టులు, ఫ్లైయింగ్ స్కూళ్లు, విమానాశ్రయాలు మొత్తం 148 ఉన్నాయి. 30.06.2023 నాటికి, వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్) మొత్తం ప్రాంతీయ అనుసంధాన పథకం–ఉడే దేశ్కా ఆమ్ నాగరిక్(ఆర్సీఎస్ – ఉడాన్) స్కీమ్ నిర్వహణ కోసం ఎంపిక చేసిన ఎయిర్‌లైన్ ఆపరేటర్‌లకు రీజినల్ ఎయిర్ కనెక్టివిటీ ఫండ్ ట్రస్ట్ (ఆర్ఏసీఎఫ్టీ) నుండి రూ. 2729.11 కోట్లు విడుదలయ్యాయి. వచ్చే ఐదేళ్లలో పౌర విమానయాన రంగం గణనీయంగా వృద్ధి చెందే అవకాశం ఉంది. వృద్ధికి సంబంధించిన కొన్ని రంగాలు క్రింది విధంగా ఉన్నాయి:

దేశంలోని 21 గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలను అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో 11 గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలు ఇప్పటికే ప్రారంభించబడ్డాయి. ఆరు విమానాశ్రయాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.

కొత్త గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల అభివృద్ధి కోసం భారత ప్రభుత్వం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్స్ (జిఎఫ్ఏ) పాలసీ, 2008ని రూపొందించింది. పాలసీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వంతో సహా ఏ డెవలపర్ అయినా విమానాశ్రయాన్ని అభివృద్ధి చేయాలనుకుంటే వారు తగిన స్థలాన్ని గుర్తించి, విమానాశ్రయ నిర్మాణానికి ముందస్తు సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసి 'సైట్ క్లియరెన్స్ కోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనను సమర్పించాలి. అనంతరం 'సూత్రప్రాయ' ఆమోదం లభిస్తుంది. దేశవ్యాప్తంగా గోవాలోని మోపా, నవీ ముంబై, మహారాష్ట్ర లోని షిర్డీ మరియు సింధుదుర్గ్, కర్ణాటకలోని కలబురగి, విజయపుర, హాసన్, శివమొగ్గ, మధ్యప్రదేశ్‌లోని దబ్రా (గ్వాలియర్) ఉత్తర ప్రదేశ్‌లోని ఖుషినగర్, నోయిడా (జేవార్), గుజరాత్‌లోని ధోలేరా, హిరాసర్, పుదుచ్చేరిలోని కారైకల్, ఆంధ్రప్రదేశ్‌లోని దగదర్తి, భోగాపురం, ఒర్వకల్ (కర్నూలు), పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్, సిక్కింలోని పాక్యోంగ్, కేరళలోని కన్నూరు, అరుణాచల్ ప్రదేశ్‌లోని హోలోంగి (ఇటానగర్)లో 21 కొత్త గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల ఏర్పాటుకు భారత ప్రభుత్వం 'సూత్రప్రాయ' ఆమోదం తెలిపింది. వీటిలో 11 అనగా దుర్గాపూర్, షిర్డీ, కన్నూర్, పాక్యోంగ్, కలబురగి, ఓర్వకల్ (కర్నూల్), సింధుదుర్గ్, ఖుషీనగర్, ఇటానగర్, మోపా మరియు శివమొగ్గ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల ఏర్పాటుకు కార్యాచరణ రూపొందించబడింది.

పైన పేర్కొన్న 21 గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలలో గోవాలోని మోపా, మహారాష్ట్రలోని నవీ ముంబై, పుదుచ్చేరిలోని కారైకల్, ఉత్తర ప్రదేశ్‌లోని జేవార్ (నోయిడా) గుజరాత్‌లోని ధోలేరా, హిరాసర్ మరియు ఆంధ్రప్రదేశ్‌లోని భోగాపురంలో 7 గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలను అంతర్జాతీయ విమానాశ్రయాలుగా ఏర్పాటు చేయడానికి భారత ప్రభుత్వం 'సూత్రప్రాయ' ఆమోదం తెలిపింది. ఈ 7 విమానాశ్రయాలలో ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) తన స్వంత వనరుల నుండి వరుసగా రూ.1405 కోట్లు, రూ.1305 కోట్ల మొత్తం ప్రాజెక్టు వ్యయంతో హిరాసర్, ధోలేరా అనే రెండు విమానాశ్రయాలను అభివృద్ధి చేసింది. మిగిలిన గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్ట్‌లకు ఫైనాన్స్ చేయడం సంబంధిత ఎయిర్‌పోర్ట్ డెవలపర్‌ల బాధ్యత. ఇంకా విమానాశ్రయ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి భూసేకరణ, తప్పనిసరి అనుమతుల లభ్యత, ఆర్థిక మూసివేత మొదలైన అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది.

పౌర విమానయాన మంత్రిత్వ శాఖ (ఎంఒసిఏ) గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలతో సహా దేశంలో విమానాశ్రయ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రైవేట్ పెట్టుబడిదారుల నుండి పెట్టుబడులను ఆకర్షించడానికి వివిధ చర్యలు చేపట్టింది. ఎఫ్‌డిఐ పాలసీ కింద గ్రీన్‌ఫీల్డ్ మరియు బ్రౌన్‌ఫీల్డ్ విమానాశ్రయ ప్రాజెక్టులలో 100% విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డిఐ) అనుమతించబడ్డాయి. కేరళలోని కన్నూర్ (రూ. 2342 కోట్లు), పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్ (రూ. 670 కోట్లు) గోవాలోని మోపా (రూ. 3400 కోట్లు), నవీ ముంబై (రూ. 19646 కోట్లు), మహారాష్ట్రలోని సింధుదుర్గ్ (రూ. 520 కోట్లు), ఆంధ్రప్రదేశ్ లోని భోగాపురం (రూ. 2500 కోట్లు), ఉత్తరప్రదేశ్‌లోని నోయిడా (జేవార్) (రూ. 10056 కోట్లు) ప్రైవేట్ పెట్టుబడితో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి) పద్ధతిలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల అభివృద్ధిని చేపట్టిన వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు 'సూత్రప్రాయంగా' ఆమోదం తెలిపింది.

ఇండస్ట్రీ అంచనాల ప్రకారం వచ్చే ఐదేళ్లలో భారతదేశంలో సంవత్సరానికి 1000 మంది పైలట్ల అవసరం ఉండవచ్చు. దేశంలో పైలట్ల లభ్యతను పెంచడానికి, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) ఫ్లయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ విధానాన్ని సరళీకృతం చేసింది. ఇండస్ట్రీ అంచనాల ప్రకారం, ప్రధాన దేశీయ విమానయాన సంస్థలు తమ విమానాలకు 900 కంటే ఎక్కువ జోడింపులను చేసే అవకాశం ఉంది. పథకం యొక్క కరెన్సీ సమయంలో 1000 ఉడే దేశ్కా ఆమ్ నాగరిక్(ఉడాన్) మార్గాలను నిర్వహించాలని, ఉడే దేశ్కా ఆమ్ నాగరిక్(ఉడాన్) విమానాల నిర్వహణ కోసం 2024 నాటికి దేశంలో 100 అన్ సర్వ్ చేయని మరియు తక్కువ సేవలందించే విమానాశ్ర-యాలు/హెలిపోర్ట్‌లు/వాటర్ ఏరోడ్రోమ్‌లను పునరుద్ధరించడం/అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఉడే దేశ్కా ఆమ్ నాగరిక్(ఉడాన్) అనేది కొనసాగుతున్న మార్కెట్ ఆధారిత పథకం. ఇక్కడ మరిన్ని గమ్యస్థానాలు/స్టేషన్‌లు మరియు మార్గాలను కవర్ చేయడానికి బిడ్డింగ్ రౌండ్‌లు ఎప్పటికప్పుడు నిర్వహించబడతాయి. నిర్దిష్ట మార్గాలలో డిమాండ్‌ను అంచనా వేయడం ఆధారంగా, ఆసక్తిగల విమానయాన సంస్థలు ఉడాన్ కింద బిడ్డింగ్ సమయంలో తమ ప్రతిపాదనలను సమర్పించాయి. ఉడే దేశ్కా ఆమ్ నాగరిక్(ఉడాన్) యొక్క అవార్డ్ రూట్‌లలో చేర్చబడిన మరియు ఉడే దేశ్కా ఆమ్ నాగరిక్(ఉడాన్) కార్యకలాపాలను ప్రారంభించడానికి అప్‌గ్రేడేషన్/డెవలప్‌మెంట్ అవసరమయ్యే విమానాశ్రయం, 'రివైవల్ ఆఫ్ అన్‌సర్వ్ అండ్ అండర్‌సర్వ్ ఎయిర్‌పోర్ట్స్' పథకం కింద అభివృద్ధి చేయబడింది.


♣♣♣

**భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరిగారితో సమావేశం అయిన పంచాయతీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, సంఘం నాయకులు**



# ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడిగా జీవీఎల్





జీవీఎల్ నరసింహారావు ,
రాజ్యసభ సభ్యులు

బీజేపీ రాజ్యసభ ఎంపీ శ్రీ జీవీఎల్ నరసింహారావు ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సభ్యునిగా నామినేట్ అయ్యారు. భువనేశ్వర్‌లో ప్రధాన కార్యాలయం ఉన్న ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ లో వాల్తేరు డివిజన్ ఒకటిగా ఉంది. ఈస్ట్ కోస్ట్ జోన్ నుండి ఐదుగురు లోక్‌సభ 3 రాజ్యసభ ఎంపీలు రైల్వే జోనల్ కన్సల్టేటివ్ కమిటీలకు నామినేట్ అయ్యారు. ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్‌లోని వాల్తేరు డివిజన్‌లో ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజల ప్రయోజనాల కోసం ఈ ప్రాంతానికి చెందిన రాజ్యసభ ఎంపీగా జీవీఎల్ నరసింహారావు నామినేట్ అయ్యారు. రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఇప్పటికే విశాఖపట్నం, ఉత్తరాంధ్ర ప్రాంతాల రైల్వే వినియోగదారుల ప్రయోజనాల కోసం పాటుపడుతున్నారు. సికింద్రాబాద్-విజయవాడ మధ్య మాత్రమే మొదట ప్లాన్ చేసిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను విశాఖపట్నం వరకు పొడిగించడానికి ఎంపీ జీవీఎల్ నరసింహారావు ప్రధానంగా కృషి చేసారు. గంగా పుష్కరాలు, వేసవి సీజన్ కోసం విశాఖపట్నం, గుంటూరు నుండి వారణాసికి ప్రత్యేక రైళ్లను మంజూరు చేయడం కూడా కేంద్ర రైల్వే మంత్రితో ఎంపీ జీవీఎల్ చేసిన కృషి ఫలితమే.

విశాఖపట్నం కేంద్రంగా కొత్త సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌ను త్వరగా ఏర్పాటు చేయాలని, విశాఖ రైల్వే స్టేషన్‌లో ట్రాఫిక్ రద్దీని తగ్గించాల్సిన అవసరం ఉందని ఎంపీ జీవీఎల్ నరసింహారావు పార్లమెంట్‌లో అనేకమార్లు ప్రస్తావించారు విశాఖపట్నం నుంచి వారణాసి, లక్నో, అయోధ్య, ప్రయాగ్‌రాజ్‌లకు సాధారణ రైళ్లను ప్రారంభించాలని ఆయన పార్లమెంటులో డిమాండ్‌చేశారు. విశాఖపట్నంలో ప్రారంభమయి బెంగళూరుకు వెళ్లే విధంగా రెగ్యులర్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును ప్రారంభించాలని ఆయన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి కోరారు. విశాఖపట్నం, ఉత్తరాంధ్ర ప్రాంతంలో రైల్వే కనెక్టివిటీని మెరుగుపరచడం, మెరుగైన ప్రయాణీకుల సేవలు మరియు సౌకర్యాలు, వాల్తేరు డివిజన్‌లో మెరుగైన ప్రయాణీకుల కార్గో రవాణా కోసం అడ్డంకులు తొలగించడానికి కృషి చేస్తానని వీఎల్ నరసింహారావు తన నామినేషన్ సందర్భంగా పేర్కొన్నారు. వాల్తేరు డివిజన్ లోని రైల్వే ఉద్యోగుల సంఘాలు, మెరుగైన రైలు సేవల కోసం కృషి చేస్తున్న పౌర సంఘ సభ్యులు, పరిశ్రమల ప్రతినిధులు ఎంపీ జీవీఎల్ నరసింహారావును నియమించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ ధాష్టికాలను..ధైర్యంగా ఎదుర్కొందాం




## భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి

లీగల్ సమస్యలు వచ్చినప్పుడు కార్యకర్తలకు అండగా ఉండాలని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి పిలుపు ఇచ్చారు. ఏదైనా సమాచారం నిర్ధారణ చేసుకున్న తర్వాత మాత్రమే నిలదీయ గలుగుతాం...ఆవిధమైన కార్యాచరణ రూపొందించు కావాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు. భాజపా అనుబంధ విభాగాలైన ఆర్ టి ఎ సెల్, లీగల్ సెల్ సంయుక్త సమావేశంలో శ్రీ మతి పురందేశ్వరి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆర్ టి ఎ సెల్, లీగల్ సెల్ సంయుక్తంగా పని చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చు అన్నారు. చాలా కాలంగా ఈ విధంగా సమావేశం నిర్వహించాలని పార్టీ భావించిందన్నారు. మాఫియా మైనింగ్ పై లీగల్ సెల్, ఆర్టీఏ సెల్ సంయుక్త పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఆర్టీఐ ద్వారా వచ్చే సమాచారం ఆధారంగా ఉద్యమం నిర్మించవచ్చు అన్నారు. ఓటర్ లిస్టులో ఓట్లతొలిగింపు అంశాలు పై దృష్టి కేంద్రీకరించాలి. పోరాటాలు చేసే కార్యకర్తలు లో విశ్వాసం నింపుదాం అన్నారు. సమావేశంలో బిజెపి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు కు న్యాయ సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నాం అన్నారు. ఆర్టిఐ సెల్ రాష్ట్ర కన్వీనర్ వెంగమాంబ శ్రీ నివాస్ ఆర్టిఐపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. సమావేశంలో బిజెపి సీనియర్ నేత లు పాకా వెంకట సత్యనారాయణ, రంగరాజు తదితరులు మాట్లాడారు.

### పార్టీ బలోపేతంలో మోర్చాల పాత్ర కీలకం

రాష్ట్రంలో బీజేపీ'ని పటిష్టం చేయడంలో పార్టీ అనుబంధ విభాగాల (మోర్చా'ల)పాత్ర ఎంతో కీలకమని రాష్ట్ర భాజపా అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరిగారు పేర్కొన్నారు. రాష్ట్ర పార్టీ కార్యాలయంలో పార్టీ వివిధ మోర్చా'ల రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఆ విభాగం రాష్ట్ర భాధ్యులతో శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర స్థాయిలో గత సంవత్సరం కాలంలో వివిధ మోర్చాల పనితీరు వారు చేసిన కార్యక్రమాలు, భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని, పార్టీ లోకి నూతన వ్యక్తులు, వర్గాలను చేర్పించి పార్టీ పటిష్టతకు నిరంతరము ప్రజల్లో మమేకమై పనిచేయాలని పిలుపునిచ్చారు. అన్ని మోర్చా' లు ఆయా వర్గాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పట్ల ప్రణాళికా రచన చేసి, ప్రజా ఆందోళనలు నిర్వహించాలని తద్వారా ప్రజా విశ్వాసం పొందటానికి కలసికట్టుగా పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పురందేశ్వరి గారితో పాటు, పార్టీ రాష్ట్ర సహ ఇంచార్జి శ్రీ సునీల్ దేవధర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

### అధ్యక్షులను అభినందించిన సర్పంచుల సంఘం

రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి గారిని కలిసిన రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు శ్రీ వై వీ బీ రాజేంద్ర




ప్రసాద్ నేతృత్వంలోని సర్పంచులు కలసి వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం దారి మళ్లించిన నిధులను తిరిగి వారి ఖాతాల్లో జమచేసేం దుకు పంచాయతీ సర్పంచుల ఉద్యమానికి మద్దతునిస్తూ, ఈ నెల 10న అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని శ్రీమతి పురందేశ్వరి ప్రకటించడంపై వారు హర్షం వ్యక్తంచేస్తూ ఈ మేరకు ధన్యవాదాలు తెలిపారు. తమ సమస్యలను అధ్యక్షుల వారికి కూలంకుషంగా వివరించారు. కేంద్రం పంచాయతీలకు నేరుగా ఇస్తున్న నిధులను దారి మళ్లించి ఇతర పనులకు వినియోగించుకోవడం చట్ట విరుద్దమని చెప్పారు. ఈ అంశాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి నిధులు సర్పంచుల ఖాతాలకే వచ్చేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా శ్రీమతి పురందేశ్వరి హామీ ఇచ్చారు. అలాగే ఆగస్టు 17' న విజయవాడలో జరుప తలపెట్టిన ఆందోళనా కార్యక్రమం పట్ల కూడా వారు కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ రాష్ట్ర శాఖ గ్రామ పంచాయతీ సర్పంచ్ ల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న కృషిని పంచాయితీ రాజ్ ఛాంబర్ ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధనరెడ్డి, సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి బి.ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

## మేధావులకు భాజపాను దగ్గరచేయాలి

రాష్ట్రంలో వివిధ రంగాలకు చెందిన నిపుణులు, మేధావులను భాజపాకు దగ్గర చేసేలా భాజపా వివిధ శాఖల సెల్స్ పనిచేయాలని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి కోరారు. భాజపా రాష్ట్ర బీజేపీ సెల్స్ – డిపార్ట్మెంట్స్ రాష్ట్ర స్థాయి సమావేశంలో ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొని దిశానిర్దేశం చేశారు. పార్టీని ఆయా వర్గాలకు చేరువ చేయడంలో అనుబంధ సంఘాలు, విభాగాలు కీలక పాత్ర పోషించాలని పిలుపు ఇచ్చారు. అవసరమైతే స్వల్పకాలిక ఉద్యమాలు రూపకల్పన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తగు సమయం నిర్ధేశించుకుని సమన్వయంతో ఉద్యమాలు చేయాలన్నారు. అనుబంధ విభాగాల ద్వారా ఆయా రంగాలకు దగ్గరయ్యేందుకు మార్గం సుగమం అవుతుంది. కేంద్ర ప్రభుత్వ పథకాలను లబ్దిదారులకు అందించినప్పుడే అవి బిజెపి పథకాలు గా ప్రజలు గుర్తిస్తారన్నారు. రాష్ట్రంలో వివిధ వృత్తులు కులాలు వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను గుర్తించి, వారితో కలిసి పోరాటాలు చేయడం ద్వారా మాత్రమే బీజేపీ వాణి తద్వారా ప్రజావాణి ద్వారా సమస్యలు పరిష్కారానికి చొరవ చూపి విజయం సాధించడంతో ప్రజల హృదయాల్లో స్థానం పొందాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ విష్ణువర్ధన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీ చంద్ర మౌళి,క్రమ శిక్షణ సంఘం చైర్మన్ పాకా వెంకట సత్యనారాయణ, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా మాధ్యమం ద్వారా విస్తృత ప్రచారం చేయాలి

బూత్ స్థాయి నుంచి వాట్స్ ప్ గ్రూప్ లు ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వ పథకాల ను సోషల్ మీడియా మాధ్యమం ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి పిలుపు ఇచ్చారు. బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ కేశవ్ కాంత్ అధ్యక్షతన రాష్ట్ర సోషల్ మీడియా ప్రతినిధులతో బిజెపి రాష్ట్ర కార్యాల యం లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పురందేశ్వరి గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచారం ద్వారా ఈ



రాష్ట్రానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏం చేస్తున్నారు అనే అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పై విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారం తిప్పి కొట్టాలన్నారు. సోషల్ మీడియా మాధ్యమం ద్వారా మాత్రమే ప్రజలకు కేంద్ర ప్రభుత్వం పథకాలు వివరించి వచ్చే ఎన్నికలకు మనం సమాయత్తం కావాల్సిన అవసరం ఉందన్నారు. అసెంబ్లీ నియోజకవర్గం,మండలం, గ్రామీణ ప్రాంతాల్లో సైతం వాట్స్ ప్ గ్రూప్ లు ఏర్పాటు చేసి నిజాలు, వాస్తవాలు ప్రజలకు తెలియ చేయాలి అన్నారు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సోషల్ మీడియా ఇంఛార్జి విష్ణువర్ధన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేటుకూరి సూర్య నారాయణ రాజు తదితరులు మాట్లాడారు. సోషల్ మీడియా కన్వీనర్ కేశవ్ కాంత్ బిజెపి సోషల్ మీడియా చేస్తున్న కార్యక్రమాలు ఎల్ఈడీ స్క్రీన్ పై ప్లే చేశారు ...

## చేనేత, మత్స్య కార సంఘాల వినతులు

చేతి వృత్తులు, చేనేత సొసైటీలు, మత్స్యకార సొసైటీ నాయకులతో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరిగారితో సమావేశం అయ్యారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను పురందేశ్వరి గారి దృష్టికి తీసుకువచ్చారు. ఈసందర్భంగా పురందేశ్వరిగారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆయారంగాలకు కింది స్థాయి వరకు చేరవలసిన ఆవశ్యకతను చెబుతూ ఈ సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టిలోకి తీసుకుని వెళ్ళి పరిష్కారానికి ప్రయత్నం చేస్తానన్నారు. త్వరలో రాష్ట్రంలో పర్యటించే సందర్భంగా ఆయా వర్గాల నాయకులను,లబ్ధిదారులను నేరుగా కలిసి ,వారి దీర్ఘకాలిక పెండింగ్ లో ఉన్న సమస్యల పై రాష్ట్ర వ్యాప్త ఉధ్యమానికి, కేంద్రం ప్రభుత్వ సహకారంతో పరిష్కారానికి శ్రీకారం చుడతానన్నారు. ఆమెను కలసిన వారిలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రమౌళి, చేనత సొసైటీ నాయకులు నారాయణ స్వామి, చేతివృత్తుల రాష్ట్ర కన్వీనర్ ఆచారి, మత్స్యకార విభాగం రాష్ట్ర కన్వీనర్ బొమ్మిడి గణేష్, సైకం భాస్కరరావు తదితరులు ఉన్నారు.

## సమస్యలు పరిష్కారానికి కృషిచేస్తా...

ముస్లిం కమ్యునిటీకి చెందిన దూదేకుల వర్గానికి సంబందించిన సమస్యలు పరిష్కారానికి తాను కృషిచేస్తానని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరిగారు హామీ ఇచ్చారు. దూదేకుల కమ్యూనిటి అనాదిగా వివక్షకు గురౌతున్న విషయాన్ని పరిశీలించానని వారి సమస్యలు పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ముస్లిం కమ్యునిటీకి సంబందించిన వక్ఫ్ బోర్డు, హజ్ కమిటీ, ఉర్దు అకాడమీ, మైనార్టీ ఫైనాన్స్ కమిటీ, అంజుమన్ కమిటీల్లో న్యాయం జరగడం లేదని బిజెపి అధ్యక్షురాలు శ్రీమతి దగ్గబాటి పురందేశ్వరి గారి దృష్టికి దూదేకుల సామాజిక వర్గ నేతలు తీసుకుని రావడంతో పురందేశ్వరిగారు స్పందిస్తూ దూదేకులవర్గానికి అందాల్సినంత సమన్యాయం అందేందుకు తాను సహకరిస్తానని హామీ ఇచ్చారు. దూదేకుల వర్గానికి ఇంతవరకు రాజ్యాధికారం దక్కలేదని జనాభా ప్రాతిపదికన న్యాయ జరగలేదని తమకు ఏ రాజకీయ పార్టీ కూడా ఎమ్మెల్యే సీటు ఇచ్చిన సందర్భంలేదని నేతలు ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం కార్పోరేషన్ ఇచ్చినప్పటికీ నయాపైసా కూడా విదిల్చలేదన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో దూదుకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె పీర్ మహ్మద్, రాష్ట్ర మహిళాఅధ్యక్షురాలు డాక్టర్ డి మస్తానమ్మ, సంఘ నేతలు మహ్మద్ ఖాజావల్లీ, అహ్మద్ అరీఫ్, నాగూర్ వల్లీ తదితరులు ఉన్నారు.

Declaration:
SCVJ-MGST/189/2016-SA(A9)-SCO-VJA

RNI. No. 70770/1999.

Date of Publication : 30-7-2023




Published and Printed by G.R. RAVINDRA RAJU on behalf of Bharateeya Janata Party and Printed at Kamalavani Publications D.No: 29-28/1-11, Near Muncipal School, Kovelamudi vari street, Suryaraopet, VIJAYAWADA-520002, Ntr Dist., A.P.,Editor : G.R. RAVINDRA RAJU.Ph : 0866^2433977